RNI No.TELTEL/2005/16755
# ప్రజాబలం
PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

22 ఆగస్ట్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:70

## ప్రతిపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ (రిటైర్డ్)నామినేషన్ దాఖలు



న్యూఢిల్లీ, ఆగస్ట్ 21ప్రతిపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి మరియు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ (రిటైర్డ్) బి. సుదర్శన్ రెడ్డి గురువారం, సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ ఎఐసిసి చీఫ్ రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ,మరియు ప్రతిపక్ష పార్టీల సీనియర్ నాయకుల శరత్ పవర్ సమక్షంలో వై-పి ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు.సెప్టెంబర్ 9న జరగనున్న ఎన్నికల్లో ఆయన ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌పై పోటీ చేయనున్నారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత తన ప్రకటనలో, ఈ ఎన్నిక కేవలం ఒక వ్యక్తికి సంబంధించినది కాదని, పార్లమెంటు సమగ్రతతో పనిచేసే, అసమ్మతిని గౌరవించే మరియు సంస్థలు స్వాతంత్ర్యం మరియు న్యాయంగా ప్రజలకు సేవ చేసే భారతదేశం యొక్క ఆలోచనను పునరుద్ధాటించడం గురించి అని నొక్కి చెప్పారు.బి. సుదర్శన్ రెడ్డి గురువారం ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు

ఎన్నికైతే, నిష్పాక్షికత, గౌరవం మరియు సంభాషణ మరియు మర్యాదకు దృఢమైన నిబద్ధతతో ఉపాధ్యక్ష పదవిని నిర్వర్తిస్తానని ప్రతిజ్ఞ చేశారు., ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా భారత ఉపరాష్ట్రపతి పదవికి నా నామినేషన్ పత్రాలను దాఖలు చేసే గౌరవం నాకు లభించింది. నేను లోతైన వినయం, బాధ్యత మరియు మన రాజ్యాంగంలో పొందుపరచబడిన విలువలకు అచంచలమైన నిబద్ధతతో అలా చేసాను" అని ప్రకటనలో తెలిపారు."ప్రజా సేవలో నా జీవితం - భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, న్యాయ విద్యార్థిగా మరియు ఈ గణతంత్ర ప్రజాస్వామ్య సంప్రదాయాలలో పాతుకుపోయిన పౌరుడిగా – భారతదేశం యొక్క నిజమైన బలం ప్రతి వ్యక్తి గౌరవంలో, రాజ్యాంగ నైతికత రక్షణలో మరియు మన వైవిధ్యంలో ఐక్యతలో ఉందని నాకు నేర్పింది" అని ఆయన అన్నారు.కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ తివారీ మరియు ఇతరులతో కలిసి, సెంటర్ సభ్యుడు బి సుదర్శన్ రెడ్డి, నామినేషన్ దాఖలు చేయడానికి ముందు, ఆగస్టు 21, గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో గాంధీ విగ్రహాన్ని సందర్శించారు.

కాంగ్రెస్ నాయకుడు ప్రమోద్ తివారీ మరియు ఇతరులతో కలిసి, సెంటర్ సభ్యుడు నామినేషన్ దాఖలు చేయడానికి ముందు, గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో గాంధీ విగ్రహాన్ని సందర్శించారు.

"ఈ ఎన్నిక కేవలం ఒక వ్యక్తి గురించి కాదు. ఇది మన వ్యవస్థాపకులు ఊహించిన భారతదేశం యొక్క ఆలోచనను పునరుద్ఘాటించడం గురించి – పార్లమెంట్ సమగ్రతతో పనిచేసే భారతదేశం, అసమ్మతిని గౌరవించే భారతదేశం, మరియు సంస్థలు స్వాతంత్ర్యం మరియు న్యాయంగా ప్రజలకు సేవ చేసే భారతదేశం," అని అన్నారు.రాజ్యసభ చైర్‌పర్సన్‌గా ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం యొక్క అత్యున్నత సంప్రదాయాలను పరిరక్షించే బాధ్యతను కలిగి ఉంటారని ఆయన అన్నారు. "ఎన్నికైతే, నేను నిష్పాక్షికత, గౌరవం మరియు సంభాషణ మరియు మర్యాదకు స్థిరమైన నిబద్ధతతో ఆ పాత్రను నిర్వర్తిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను" అని ఆయన అన్నారు.

తనపై నమ్మకం ఉంచినందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులకు మరియు న్యాయం, సమానత్వం మరియు సామరస్యం కోసం ఈ సమిష్టి పోరాటాన్ని ప్రేరేపిస్తున్న లెక్కలేనన్ని పౌరులకు కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."మన రాజ్యాంగంపై విశ్వాసం మరియు మన ప్రజలపై ఆశతో, నేను ఈ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నాను. మన ప్రజాస్వామ్య స్ఫూర్తి మనందరికీ మార్గనిర్దేశం చేస్తూనే ఉండాలని కోరుకుంటున్నాను" .

ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన ఎలక్టోరల్ కాలేజీలో లోక్‌సభ మరియు రాజ్యసభ సభ్యులు ఉంటారు. రాజ్యసభ నామినేటెడ్ సభ్యులు కూడా తమ ఓటు వేయడానికి అర్హులు. ఎలక్టోరల్ కాలేజీ యొక్క ప్రభావవంతమైన బలం 781 మరియు మెజారిటీ మార్కు 391.

గోవాకు చెందిన మొదటి లోకాయుక్త , హైదరాబాద్‌లోని అంతర్జాతీయ మధ్యవర్తిత్వం మరియు మధ్యవర్తిత్వ కేంద్రం యొక్క ట్రస్టీల బోర్డులో కూడా ఉన్నారు.ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఎంపిక చేయాలనే చర్య ఉపరాష్ట్రపతి ఎన్నికను దక్షిణ వర్సెస్ దక్షిణ పోటీగా మార్చింది. దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవికి తమ నామినీగా రాజకీయేతర ముఖాన్ని ఎంచుకోవాలని ప్రతిపక్షాలు కోరుకున్నాయి.

అధికార ఎన్డీఏ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్‌ను ఎంపిక చేసింది. తమిళనాడుకు చెందిన, ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన అనుభవజ్ఞుడైన బిజెపి నాయకుడు రాధాకృష్ణన్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు.

అంతకుముందు, నామినేషన్ దాఖలు చేయడానికి కొద్దిసేపటి ముందు మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలను సంఖ్యల కంటే భావజాల పోటీగా రూపొందించి, పార్టీల సరిహద్దులకు అతీతంగా మద్దతు లభిస్తుందని రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

"సంఖ్యలు ముఖ్యమైనవి... వాస్తవానికి, నేను ఆశాజనకంగా ఉన్నాను. నేను ఏ రాజకీయ పార్టీకి చెందినవాడిని కాను కాబట్టి, అందరూ నన్ను మద్దతు ఇస్తారని నేను నమ్ముతున్నాను... నేను నిన్న చాలా స్పష్టంగా చెప్పాను. ఇది భావజాల యుద్ధం" అని అన్నారు.బుధవారం, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రెడ్డి నామినేషన్ రాజ్యసభ పనితీరుకు "న్యాయం, నిష్పాక్షికత మరియు గౌరవాన్ని" పునరుద్ధరించడానికి ప్రతిపక్షం యొక్క దృఢ నిబద్ధతగా నిలుస్తుందని అన్నారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ సెప్టెంబర్ 9న జరుగుతుందని, అదే రోజు ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం ముందుగా ప్రకటించింది. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ ఆగస్టు 21, అభ్యర్థులు ఆగస్టు 25 వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

జగ్దీప్ ధంఖర్ జూలై 21న పార్లమెంటు వర్షాకాల సమావేశాల మొదటి రోజున ఆరోగ్య కారణాలను చూపుతూ రాజీనామా చేయడంతో ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయింది.

పార్లమెంట్ ఉభయ సభల ఎంపీలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 64 మరియు 68 కింద ఉన్న నిబంధనల ప్రకారం జరుగుతాయి. ఎన్నికల కమిషన్ రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి ఎన్నికల చట్టం, 1952 ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నికలను ప్రకటిస్తుంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 66(1) ప్రకారం, ఉపరాష్ట్రపతి ఎన్నిక ఒకే బదిలీ ఓటు ద్వారా దామాషా ప్రాతినిధ్య వ్యవస్థ ద్వారా జరుగుతుంది మరియు అటువంటి ఎన్నికలలో ఓటింగ్ రహస్య బ్యాలెట్ ద్వారా జరుగుతుంది.

## 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు

### రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



వార్తా 2 లో

## ప్రధాని మోదీ గారికి మంత్రి తుమ్మల లేఖ

**వ్యవసాయ యంత్ర పరికరాల పై 12 శాతం జీ.ఎస్.టీ మినహాయింపు చేయాలని విజ్ఞప్తి**

**.ప్రధాని మోదీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్**

**కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి తుమ్మల లేఖలు**

**యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలి – మంత్రి తుమ్మల**

**– ఎవరైనా డీలర్లు ఎక్కువ ధరకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి – మంత్రి తుమ్మల**

**– జిల్లా వ్యవసాయశాఖ అధికారులతో మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్..**

**.....దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన వ్యవసాయ రంగం మన జనాభాలో అరవై ఐదు శాతం పైగా జనాభాకు జీవనాధారం.**




దేశ జనాభాకు సరిపడా ఆహార ధాన్యాలు పంటలు ఉత్పాదకతలో ఆధునిక సాగు పద్ధతులు రైతాంగం అమలు చేయాలంటే వ్యవసాయ యాంత్రీకరణ దిశగా రైతులను ప్రోత్సహించాలి.కానీ వ్యవసాయ యంత్రాలు పరికరాలు పై 12 శాతం జీ ఎస్ టీ విధించడం వల్ల రైతాంగం కు ఆర్థిక భారంగా మారింది.సన్నకారు రైతులు వ్యవసాయ పరికరాలు కొనే స్థోమత లేక సాగు యాజమాన్య పద్ధతులు పాటించ లేక దిగుబడులు తక్కువగా ఉండటం సాగు పెట్టుబడులు భారంగా మారాయి.

..ఆధునిక సాగు యాజమాన్య పద్ధతులు పాటించేలా కూలీల కొరత పెట్టుబడులు భారం లేకుండా సన్నకారు రైతులకు మేలు జరిగేలా 12 శాతం జీ ఎస్ టీ మినహాయించడం చేయాలని గౌరవ ప్రధాని మోదీ గారికి ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గారికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు లేఖ రాశారు.తెలంగాణ రైతాంగంకు మాత్రమే కాకుండా యావత్ దేశ వ్యాప్తంగా రైతాంగం కు మేలు చేసేలా 12 శాతం జీ ఎస్ టీ మినహాయించడం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల గారు విజ్ఞప్తి చేశారు...

రైతులకు యూరియా స్టాక్ ఎప్పుడు వస్తుందో తెలిసేలా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని మంత్రి తుమ్మల జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. యూరియా లభ్యతపై జిల్లా వ్యవసాయ అధికారులతో వ్యవసాయశాక కమిషనరేట్ లో మంత్రి తుమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలి అని అన్నారు. జిల్లాలకు వచ్చే యూరియా ముందుగానే తెలియపరచడం జరుగుతుంది కాబట్టి ఆ రేక్ నుంచి వివిధ జిలాల్లకు వెంటనే యూరియాను తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్ పోర్టింగ్ లో సమస్యలు ఉన్నట్టయితే కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. మండలాల వారిగా యూరియా స్టాక్ మరియు అవసరాలు తెలుసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

అలాగే ప్రైవేట్ డీలర్ల వద్ద నున్న యూరియా నిలువలను కూడా రైతులకు అమ్మే విధంగా చూడాలని మరియు క్యూ లైన్ లేకుండా చూడాలని సూచించారు. మండలాలలో ప్రతి స్టాక్ పాయింట్ వద్ద యూరియా నిలువలను మానిటర్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడకు యూరియా ను తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎవరైన ప్రైవేట్ డీలర్లు ఎక్కువ ధరకు అమ్మినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిస్టాక్ పాయింట్ ను మండల వ్యవసాయ అధికారులతో, ఏఈఓలతో నిత్యం పర్యవేక్షించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సీజన్ త్వరగా ప్రారంభంకావడం, వర్షాలు ముందుగా రావడం, సాగర్ నీరు త్వరగా విడుదల చేయడంతో జూన్ లో వేయవలిసిన పత్తి, మొక్కజొన్నలాంటి పంటలు ముందుగానే వేసుకోవడం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్రం యూరియా సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. యూరియా అమ్మకాలలో పాస్ బుక్ అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. రైతులు నానో యూరియాను వాడేలా ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ డైరెక్టర్ Dr B.Gopi గారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## 2 కోట్ల రూపాయల నిధులతో రాజంపేట నుండి హాస్టల్ గడ్డ ఈద్గా వరకు సిసి రోడ్ నిర్మాణం, రాజంపేట ఫిల్టర్ బెడ్ లోపల సిసి రోడ్, లైటింగ్ ఏర్పాటు

. సెప్టెంబర్ 10 వరకు పనులు ప్రారంభించాలని మున్సిపల్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్ష

రాజంపేట %ఇ% రోడ్ నుండి ఈద్గా వరకు సిసి రోడ్ వేయించాలని, పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డిరాజం పేట ఫిల్టర్ బెడ్ లోపల ప్రాంగణం లో పూర్తిగా సిసి రోడ్ వేయాలని అధికారులకు తెలిపారు

ఫిల్టర్ బెడ్ లో ఎల్లప్పుడూ వెలుతురు ఉండేలా ప్రత్యేకంగా స్థంబాలు ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన

రాజంపేట నుండి ఈద్గా వరకు సి సి రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ లో సిసి , లైటింగ్ పనులకు 2 కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందని జగ్గారెడ్డి కి తెలిపిన అధికారులు

మున్సిపల్ జెనరల్ ఫండ్ ద్వారా సిసి రోడ్ నిర్మాణం తో పాటు ఫిల్టర్ బెడ్ లోపల సిసి, లైటింగ్ పనులు చేసేలా చూడాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి వేరే ఏదైనా. ఫండ్ వచ్చిన తర్వాత జెనరల్ ఫండ్ కు అడ్జెస్ట్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు అనుమతి కోరాలని నిర్ణయం

## తెలంగాణ మనోభావాలకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపైన చర్యలు తీసుకోవాలి.. బద్దం సతీష్ గౌడ్.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** తేదీ 21గురువారం న ఉదయం 12.30 మధ్యాహ్నం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ నర్సింహా కి తెలుగు బాషా సంఘం తరపున తెలంగాణ ప్రజల మనోభావాలు, ఆత్మ స్థార్యాని,మరియు తెలంగాణ మహిళా లను కించపరుస్తూ మరియు తెలంగాణా వారు 1000,2000,ఉంటే తాగి పండుకుంటారు అని ఒక్క టీవీ ఛానల్ లో చర్చ సందర్భంగా వాక్యానించాడాని ఖండిస్తున్నాము అని ఫిర్యాదు చేస్తూ తెలంగాణ ప్రజలను కించపరిచిన బీజేపీ పార్టీ కి సంబంధిచిన జిగ్నేష్ జోషి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరిన బద్దం సతీష్ గౌడ్, మరియు భార్గవ్, నాగభూషణం చారీ, గణేష్, చేతన్, నరేందర్, లోహిత్, అశోక్ తదితరులు.

## భద్రాచలం వద్ద 51.8 అడుగులకు చేరిన నీటిమట్టం

ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద, కురుస్తున్న విస్తారమైన వర్షాల కారణంగా గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నీటిమట్టం క్రమంగా పెరుగుతూ గురువారం సాయంత్రానికి 52 అడుగులకు చేరువైంది. భద్రాచలం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులపై వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలోని స్నానఘట్టాల వద్ద వరద ఉద్ధృతి అధికంగా ఉంది.గోదావరి నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్, చర్ల, దుమ్ముగూడెం, కూనవరం రహదారులపై నీరు నిలవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

ప్రజాబలం

22 ఆగస్ట్ 2025 శుక్రవారం

# అసమాన కలం యోధుడు

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయో గించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికిం చిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణ ప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండి తనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామా న్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్దత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాద కుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించ డానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ద పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది.

# 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**సైకిళ్ల పంపిణీతో ఆడపిల్లల డ్రాప్ ఔట్ తగ్గాలిలి**

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి**

**తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి**

**పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాలల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యం లో సైకిల్ లను అందజేసిన మంత్రి పొంగులేట**







**పాలేరు ప్రతినిధి ఆగష్టు 21(ప్రజాబలం)**పాలేరు నియోజకవర్గం 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు మంత్రి, గురువారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసారు. పిండిప్రోలు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు గురువారం తిరుమలాయపాలెం మండలంలో 92, నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు గడిచిన 19 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గంలో 497 కోట్ల రూపాయలు విద్యా రంగంలో ఇన్ ఫ్రా అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, తిరుమలాయపాలెంలో ఐటిఐ కేంద్రం, హస్టల్, కూసుమంచి జూనియర్ కళాశాల మంజూరు చేసామని, పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు పేద విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి కోరారు తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశలు నెరవేర్చేలా పిల్లలు బాగా చదువుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉండాలని అన్నారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల చదువు మానకూడదు అనే మంచి ఉద్దేశంతో పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు చదివే బాలికలకు సైకిల్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు 8వ తరగతి నుంచి డ్రాప్ ఔట్స్ పెరుగుతాయని శాస్త్రీయంగా తెలిసిందని, ప్రయాణ భారం దృష్ట్యా బాలికలు చదువుకు దూరం కావద్దని భావించిన మంత్రి 8వ తరగతి చదివే బాలికలకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని, సైకిళ్లను బాలికలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు పాఠశాలల్లో 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ విద్యార్థుల సంఖ్యను 250 కు పెంచేలా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దస్తులు, వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశామని అన్నారు. విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తులు పంపిణీ పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ వాడటం ద్వారా విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిచెన్ షెడ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇవ్వాలన్నారు నేలకొండపల్లి మండలానికి చెందిన 25 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు బోదులబండ లో జరిగిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి మొక్క నాటారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిసిబి డైరక్టర్ బొర్రా రాజశేఖర్, తహశీల్దార్లు విల్సన్, వెంకటేశ్వర్లు, ఎంపిడివో లు సిలార్ సాహెబ్, ఎర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, నిర్మల, జిసిడీఓ తులసి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మాదాపూర్‌లో కబ్జాకు గురైన పార్కులు, అక్రమణదారుల చెర నుంచి రోడ్డును కాపాడిన :హైడ్రా



రంగారెడ్డి, ఆగస్టు 21రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం మాదాపూర్ ప్రాంతంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో పార్కులతో పాటు రోడ్లను ఆక్రమించి చేపట్టిన పలు నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. 22.20 ఎకరాల్లో సుమారు 100 ప్లాట్లతో అనుమతి పొందిన ఈ లేఔట్‌లో 4 పార్కులుండగా 2 ఆక్రమణకు (దాదాపు 8,500 గజాలు) గురయ్యాయి. అలాగే 5,000 గజాల మేర రోడ్డు కూడా కబ్జాకు గురైంది. వీటికి తోడు 300ల గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలిసిన హోటల్ షెడ్డును కూడా హైడ్రా తొలగించింది. ఈ విధంగా మొత్తం 16000 గజాల స్థలాన్ని అక్రమణదారుల నుంచి హైడ్రా కాపాడింది. ఈ ఆస్తుల విలువ సుమారు రూ.400 కోట్ల వరకు ఉంటుంది. 1995లో అనుమతి పొందిన ఈ లేఔట్‌ను 2006లో ప్రభుత్వం రెగ్యులరైజ్ కూడా చేసింది. హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు : ఈ లేఔట్ ప్రకారం జీహెచ్ఎంసీకి గిఫ్ట్ డీడ్ చేసిన పార్కులను జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఔట్ ప్రతినిధులు హైడ్రా నిర్వహించే ప్రజావాణిలో కంప్లైంట్ చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారించిన హైడ్రా అధికారులు కబ్జాలు వాస్తవమే అని నిర్ధరించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు వాటిని గురువారం తొలగించారు. వెనువెంటనే పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడినట్లుగా సూచిస్తూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. పార్కులు, ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్?ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు పాల్పడ్డవారిపై పోలీసు కేసులు పెడుతున్నట్టు హైడ్రా అధికారులు వెల్లడించారు. జైహింద్‌రెడ్డిపై ఫిర్యాదులు : హైటెక్ సిటీ నుంచి కొండాపూర్ రహదారికి ఆనుకొని మెటల్ చార్మినార్‌కు ఎదురుగా సుమారు 300 గజాల సర్కారు స్థలాన్ని ఆక్రమించి అనుమతి లేకుండా హోటల్ నిర్మించి అద్దెలను జైహింద్‌రెడ్డి పొందుతున్నాడని జూబ్లీ ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రాకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే స్థలంలో భారీ ప్రకటనల హోర్డింగ్ కూడా పెట్టి రెండింటి ద్వారా నెలకు రూ.4 లక్షల వరకూ ఆదాయాన్ని పొందుతున్నాడని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో హోటల్‌ను నిర్మించి అద్దెను వసూలు చేస్తున్న వైనంపై గతంలో జీహెచ్ఎంసీ(గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్) నోటీసులు కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 2006లో రెగ్యులరైజ్ అయిన లే ఔట్ అక్కడి ప్లాట్ ఓనర్లకు తెలియకుండా తర్వాత ఎలా రద్దవుతుందని వాపోయారు. యూఎల్‌సీ భూమి అయితే సర్కారుకు చెందుతుందని మధ్యలో జైహింద్ రెడ్డిది ఎలా అవుతుందని ఎన్‌క్లేవ్ ప్రతినిధులు హైడ్రా అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయనపై చాలావరకు ల్యాండ్ గ్రాబింగ్ కేసులున్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా గురువారం ఆక్రమణలను కూల్చివేసింది. హైదరాబాద్? నగరంలో నీటి వనరులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకోసం పనిచేస్తున్న హైడ్రా ఇప్పటికే పలు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపింది. అక్రమార్కుల చెర నుంచి ప్రభుత్వ స్థలాలను కాపాడింది.

వరద ముప్పులేని నగరంగా భాగ్యనగరం : గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి, వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్?ను తీర్చిదిద్దాలనేదే హైడ్రా ముఖ్య లక్ష్యమని రంగనాథ్ కొద్ది రోజుల క్రితం వివరించారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారులు ఆక్రమణలను నిరోధించి, ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు.

## సుంకేసుల బ్యారేజీకి భారీ వరద ,20 గేట్లు తెరిచి నీటి విడుదల

గద్వాల, ఆగస్టు 21 ఎగువ కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా, టీబీ డ్యాం నుండి విడుదలైన నీటితో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి సమీపంలోని సుంకేసుల బ్యారేజీకి భారీగా వరద కొనసాగుతోంది. గురువారం బ్యారేజీకి 1,45,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండటంతో, 19 గేట్లను 2 మీటర్లు, ఒక గేటును 1 మీటరు మేర ఎత్తి, మొత్తం 20 గేట్లతో 1,39,100 క్యూసెక్కులను, కేసీ కెనాల్‌కు 2,534 క్యూసెక్కులను కలిపి 1,41,634 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

# గో వృషభ పూజా పర్వదినం... పోలాల అమావాస్య”

భిన్నసంస్కృతులు, భాషలు, ధర్మాలు, ప్రజల కేంద్రస్థానమై, అఖండ మరియు అవిభాజ్యమైన సంస్కృతికి మూలాధారమైన భారతావని ప్రాచీన కాలంనుండీ వ్యవసాయ ప్రధాన దేశం కావడం గ్రామీణులలో అధిక సంఖ్యాకులు రైతుల కావడం, ఎద్దు మరియు నాగళ్ళతో విడదీయరాని బంధం, అనుబంధాన్ని ఏర్పరచుకున్న రైతు వాటికి కృతజ్ఞతను ప్రకటించే వారసత్వ ఆచార క్రమంలో, ఏటా శ్రావణ మాస ముగింపు దినమైన అమావాస్యను 'పోలాల అమావాస్య'గా పండగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న సత్సాంప్రదాయం. దీనిని గో, వృషభ ఉద్దిష్టమైన పర్వదినంగా భావిస్తారు. శ్రావణ కృష్ణ అమావాస్యను తెలుగు ప్రజలు "పోలామావాస్య లేక పోలాలామావాస్య"గా వ్యవహరిస్తారు. "పోల" అనగా కడుపునిండా మేతమేసి నీరు త్రాగి పనిపాట లేకుండిన ఎద్దు అని అర్థం. "అమా" అంటే అమావాస్య. పోలాలామావాస్య అంటే ఎద్దులను బాగా మేపే అమావాస్య అని అర్థం. పౌరాణిక గాథ ప్రకారం అంధకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మను గూర్చి తపస్సుచేసి, అనేక వరాలు పొంది, వరగర్వం చేత ఒకసారి పార్వతిని కామించడం జరిగింది. శివుడు భూలోకానికి వెళ్ళిన వేళ కనిపెట్టి, అంధకాసురుడు పార్వతి వద్దకు వెళ్ళి తన దుష్టచింతను తెలిపాడు. అదిగాంచి వాకిట కావలిగల నంది అంధకునితో యుద్ధానికి తలపడ్డాడు. ఇంతలో శివుడు వచ్చి వియయం తెలుసు కుని అంధకాసురిని సంహరించాడు. ఈసదర్భంలో నందికేశ్వరుడు చేసిన సాయానికి మెచ్చి శివుడు, నందిని ఏదైనా వరం కోరుకో మన్నాడు. శిలాదుడు పొలము కెక్కిరిస్తూండగా ఆది వృషభ రూపమున నేను, ఆయనకు దొరికిన రోజు శ్రావణ బహుళ అమావాస్య కనుక, ఆనాడు వృషభ పూజ చేస్తే ఫల ప్రదమయ్యేట్లు అనుగ్రహించ మమని వేడుకోగా శివుడు అనుగ్రహించాడని తెలుస్తున్నది. మాళవదేశంలో 'పోల' పండువగా, మహారాష్ట్రలో 'పిథోరి అమావాస్యగా, ఆంధ్రదేశంలో 'పోలాంబ' వ్రతాచరణలు ఆచరణలో ఉన్నాయి. అలాగే పోలాల అమావాస్యతో ముడిపడియున్న "పోలాంబ లేక పోలకమ్మ, పోలేరమ్మ" పేరుతో దేవీ పూజలు ఆచరించే నేపథ్యంలో, పెళ్లయి చాలా కాలమయినా సంతానం కలుగని స్త్రీలు, సంతానవతులైన స్త్రీలు ఈ వ్రతాన్ని ఆచరించడం సాంప్రదాయమై ఉంది. పిల్లలకు అకాల మృత్యు భయముండ కుండా పూజలు నిర్వహిస్తారు. సంతానం ఆయురారోగ్యాలతో ఉండటానికి కారణమైన గ్రామ దేవతల కరుణా కటాక్షాలు ఉండాలని, అందుకే మన పెద్దలు గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి పండుగల రూపాలలో ఎన్నో అవకాశాలు కల్పించారు. మరి అటువంటి గ్రామ దేవతలలో పోలేరమ్మ ఒక ముఖ్యమైన దేవత. పొలాల అమావాస్య భక్తి శ్రద్ధలతో జరుపుకుని, అమ్మవారుగా కొలవబడే గౌరీదేవిని పూజించి, పిల్లలకు పసుపు కొమ్ము కట్టిన తోరములను కట్టే కార్యక్రమాలు ఆచరిస్తారు. పోలాల అమావాస్య వేడుకల నిర్వహణ సనాతన ఆచారంగా వస్తున్నది. పూజచేసే చోట ఆవుపేడతో అలికి, వరిపిండితో అందమైన ముగ్గువేసి, ఒక కందమొక్కను వుంచి, పసుపుకొమ్ము కట్టిన నాలుగు తోరాలను అక్కడ వుంచి, ముందుగా వినాయకుని పూజించి, తర్వాత ఆ కంద మొక్కలోకి మంగళగౌరీ దేవిని, సంతానలక్ష్మీ దేవినిగాని ఆవాహనచేసి షోడశోపచారాలతో అర్చించి, తొమ్మిది పూర్ణం, బూరెలు, గారెలు, తొమ్మిది రకాల కూరగాయలతో చేసిన పులుసు ఆమెకు నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాత బహు సంతానవతి అయిన పెద్ద ముత్తయిదువును పూజించి, కొత్తచీర, రవికల గుడ్డ పెట్టి, నైవేద్యం పెట్టని తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని అమ్మవారికి వాయనంగా సమర్పించి దీవెనలు అందుకుంటారు. ఇలా చేస్తే పిల్లలు మృత్యువాత పడకుండా కలరా, మలేరియా , మశూచి మొదలైన వ్యాధులు రాకుండా పోచక్క తల్లి పిల్లలను కాపాడుతుందని విశ్వాసం.పొలాల అమావాస్య నాడు వ్యవసాయం కలవారు ఎద్దులకు పూజ చేస్తారు. వ్యవసాయం లేనివారు ఎద్దు బొమ్మలు మట్టితో చేసి వాటికి పూజ చేస్తారు. ఏరువాక (జ్యేష్ట) పౌర్ణమి నుండి వ్యవసాయ పనులతో తీరిక ఉండని ఎద్దులకు ఆటవిడుపుగా, రైతులు ఎద్దుల నాలుకలకు ఉప్పురాచి, నాగలి కట్టక, వ్యవసాయ పనులకు తాత్కాలికంగా విశ్రాంతి నొసంగి, ఎద్లను రంగు రంగులతో అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, అలంకరించి ,"వృషభోత్సవాన్ని" ఆనందోత్సాహాల మధ్య జరుపు కుంటారు. గ్రామదేవతను ఆరాధిస్తూ ... వ్యవసాయానికి సహకరించే పశువులను పూజించే పర్వదినం కనుక ఇది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తుంది. పోలాల అమావాస్య సందర్భంగా గృహిణులు మట్టితో ఎడ్లను, పశువుల కాపరి మృణ్మయ మూర్తులను తయారు చేసి, పూజలు నిర్వహిస్తారు. సర్వ బాధల, సకల రోగాల నివారణార్థం మరియు సర్వజనులు సుఖ శాంతులలో వర్ధిల్లాలని గ్రామ దేవతయైన పోచమ్మను ప్రార్థించి, ఆరాధించి, సువాసినులను తమ ఇళ్ళకు విందులకు ఆహ్వానించి, పోచమ్మతల్లి ప్రతిరూపా లాగా భావించి, కైమోడ్పులు, భోజన తాంబూల దక్షిణ, కట్నకానుకలతో సంతృప్తి పరచే ప్రత్యేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈసందర్భంగా ముత్తయిదువలు పోటీలుపడి వంటకాలు తయారు చేయడం సనాతన ఆచారంలో భాగం.

# బ్రిటిషర్లకు సింహ స్వప్నం

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ది గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మై, చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. 1922 ఆగష్టు 22న మన్యంలో తిరుగు బాటు ప్రారంభం అయింది. రంపచోదవరం ఏజన్సీలోని చింతపల్లి పోలీసు స్టేషనుపై 300 మంది విప్లవ వీరులతో రాజు దాడిచేసి, రికార్డులను చింపివేసి, తుపాకులు, మందుగుండు సామాగ్రిని తీసుకు వెళ్ళారు. మొత్తం 11 తుపాకులు, 5 కత్తులు, 1390 తుపాకీ గుళ్ళు, 14 బాయొనెట్లు తీసుకువెళ్ళారు. ఏమేం తీసుకు వెళ్ళారో రికార్డు పుస్తకంలో రాసి, రాజు సంతకం చేసాడు. అదే ఉత్సాహంతో మరుసటి రోజే శరభన్నపాలెం వెళ్ళి, భోజనాలు చేసి ఆ రాత్రే ఆగష్టు 23న - కృష్ణదేవు పేట పోలీసు స్టేషనును ముట్టడించి, ఆయుధాలను తీసుకు వెళ్ళారు. ముందుగా పోలీసులను భయపెట్టి బయటకు పంపేశారు. 7 తుపాకులు, కొన్ని మందుగుండు పెట్టెలు మాత్రం లభించాయి. ఆగష్టు 24న - వరుసగా మూడవ రోజు - రాజవొమ్మంగి పోలీసు స్టేషనుపై దాడి చేసారు. అయితే ఈసారి పోలీసుల నుండి కొద్దిపాటి ప్రతిఘటన ఎదురైంది. అక్కడ ఆయుధాలు దోచుకోవడమే కాక, అక్కడ బందీగా ఉన్న వీరయ్య దొరను కూడా విడిపించారు. ఈ మూడు దాడులలోను మొత్తం 26 తుపాకులు, 2500కు పైగా మందుగుండు సామాగ్రి వీరికి వశమయ్యాయి. రామరాజు పోరాటంలో అత్యంత సాహసో పేతమైనది అడ్డతీగల పోలీసు స్టేషనుపై అక్టోబర్ 15న జరిపిన దాడి. మొదటి దాడులవలె కాక ముందే సమాచారం ఇచ్చి మరీ చేసిన దాడి ఇది. అక్టోబర్ 19న రంపచోదవరం స్టేషనును పట్టపగలే ముట్టడించారు. 4మాసాల విరామం తర్వాత1923 ఏప్రిల్ 17న రాజు కొద్దిమంది అనుచరులతో అన్నవరంలో ప్రత్యక్షమయ్యాడు. రాజు బృందం స్టేషనుకు వెళ్ళారు. విప్లవకారులు 1923 జూన్ 10న ధారకొండ, కొండకంబేరు మీదుగా మల్లునగిరి వెళ్ళి పోలీసు స్టేషను, ట్రెజరీపై దాడి చేసారు .2-9-1923న రామవరం ప్రాంతానికి కమాండర్‌గా ఉన్న అండర్‌వుడ్ సైనికులకు, మన్యం వీరులకు భీకరమైన పోరాటం జరిగింది. సెప్టెంబర్ లో రాజు ముఖ్య అనుచరుడైన గాము మల్లుదొర పోలీసులకు దొరికి పోయాడు. సెప్టెంబరు 22న విప్లవ కారులు పాడేరు పోలీస్ స్టేషన్‌పై దాడి చేశారు. అక్టోబరు 26న గూడెం సైనిక స్థావరంపై దాడి చేశారు. మన్యం ప్రజలు ఎన్ని బాధలు పడుతున్నారో వివరించి, వారికి ఈ బాధలనుండి విముక్తి ప్రసాదించడానికి తాను లొంగి పోవాలని నిశ్చయించు కున్నట్లు చెప్పాడు. తనను ప్రభుత్వానికి పట్టి ఇచ్చినవారికి పదివేల రూపాయల బహుమతి లభిస్తుందని, కనుక తనను ప్రభుత్వానికి పట్టి ఇమ్మని కోరాడు. కాని తాను అటువంటి నీచమైన పని చేయ జాలనని మునసబు తిరస్కరించాడు. తరువాత,1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపం నుండి, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు.

# ఆదరణ కరువైన తోలుబొమ్మలాట

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తి కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసి పోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రామిక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధానమైనది. తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించు కున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడంలోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్న మైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించవచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు. మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజో గుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్య రూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలా శాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు.తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించు కున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్యబొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డు తగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపై పడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు. ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగం తీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు. తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ళ, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాటపర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలు బొమ్మలను ప్రదర్శిస్తారు. తోలు బొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీ ల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపించాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు. తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించి పోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితులను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలుబొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళా రూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించు కోవలసిన అవసరం ఎంతైనా అవసరం.

## పారదర్శకంగా డీఎస్సీ నియామకాలు

### అర్హులైన అభ్యర్థులను పారదర్శకంగా నియమించడమే ప్రభుత్వం దృఢ సంకల్పం

మెగా DSC-2025 పరీక్షలు పూర్తిగా నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం, సాంకేతిక భద్రతతో, పారదర్శకంగా, పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. తర్వాత టెట్ మార్కులు సరిచేసుకోవడానికి అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వడం జరిగింది. అభ్యర్థుల స్కోర్ కార్డులు విడుదల చేసిన తర్వాత కూడా ప్రతిభ కనబరిచిన ఏ అభ్యర్థి నష్టపోకూడదనే ఆలోచనతో టెట్ మార్కుల వివరాలు సవరించుకోవడానికి ఆఖరి అవకాశం కూడా ఇవ్వడమైంది. స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా కూడా పూర్తి అయిన నేపథ్యంలో ఈ నెల 22వ తేదీన మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. మెరిట్ లిస్ట్ జాబితా డీఎస్సీ అధికారిక వెబ్సైటుతో పాటు జిల్లా విద్యాధికారి వెబ్సైటులో కూడా ఉంచడం జరుగుతుంది. అభ్యర్థులు ఈ వెబ్సైట్ల నుండి మాత్రమే సమాచారం పొందాలి. వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కన్సిడరేషన్' లోకి వచ్చిన అభ్యర్థులకు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందించబడుతుంది. సదరు అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్లు జెరాక్స్ కాపీలు, 5 పాస్ పోర్టు సైజు ఫోటోలతో సర్టిఫికెట్లు వెరిఫికేషనుకు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుంది. వెరిఫికేషనుకు హాజరు కావడానికి మునుపే సంబంధిత సర్టిఫికెట్లను వెబ్సైట్లో అప్ లోడ్ చేయడం తప్పనిసరి. వెరిఫికేషన్ సమయంలో సమర్పించవలసిన సర్టిఫికెట్ల వివరాలతో కూడిన చెక్ లిస్ట్ డీఎస్సీ వెబ్సైటులో అందుబాటులో ఉంచడం జరుగుతుంది. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో అభ్యర్థి హాజరు కాకపోయినా, సరైన సర్టిఫికెట్లు సమర్పించకపోయినా, తగిన విద్యార్హతలు లేనట్లుగా రుజువైనా మెరిట్ లిస్టులో తరువాత ఉన్న అభ్యర్థికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామని దళారులు చెప్పే మాటలు, కొంతమంది సోషల్ మీడియా వేదికగా, అసత్య వదంతులు వ్యాప్తి చేస్తూ అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తూ, అభ్యర్థుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని, ఇలాంటి వదంతులు సృష్టించి వ్యాప్తి చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైంది. కాబట్టి

అభ్యర్థులు కేవలం డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న ప్రకటనలు, నోటిఫికేషన్లు, ఫలితాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని తెలియజేయడమైనది. అభ్యర్థుల వ్యక్తిగత స్కోర్లు, మెరిట్ లిస్ట్, ఎంపిక జాబితాలు, నియామక ఉత్తర్వులు మెగా డీఎస్సీ అధికారిక వెబ్సైటు, జిల్లా విద్యాధికారి వెబ్సైట్ , క్యాండిడేట్ లాగిన్ నందు మరియు ప్రభుత్వం ద్వారా విడుదల చేయబడే పత్రికా ప్రకటనల ద్వారా మాత్రమే తెలియజేయబడతాయి.

రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించేందుకు అర్హులైన అభ్యర్థులను పారదర్శకంగా నియమించాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది.

# లిక్కర్ స్కామ్‌లలో తెలంగాణ ముద్ర

## కొత్త మద్యం పాలసీ ప్రజల వెన్ను విరిచే నిర్ణయం
## 'ఇంటికి బీరు ఊరికో బార్' పాలసీ..
## మద్యం పాలసీపై తర్వలో ఉద్యమం..
## ప్రభుత్వ ఖజానా కోసం ప్రజల ప్రాణాలు పణంగా...!
## కాంగ్రెస్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం.
## అధికారుల నిర్లక్ష్యం మంత్రులు తప్పించుకోవడం..
## ప్రతి శాఖలోనూ లంచాలు మామూళ్ల పాలన..
## బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శ



**ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు 21** తెలంగాలో నిర్లక్ష్యపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. వరుస కరెంట్ షాక్స్ వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోతోన్నప్పటికీ, ప్రతి సంఘటన తర్వాత అధికారులు, సంబంధిత మంత్రులు "ఇది అనుకోని ఘటన" అని తప్పించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రతి శాఖలో లంచాలు, మామూలు పాలన కొనసాగుతుండటం, ప్రజల సమస్యలు పక్కన పెట్టి పనులు, లంచాలు పుచ్చుకోవడంలో మాత్రమే దృష్టిపెట్టినట్లుగా విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త మద్యం పాలసీ ప్రజల వెన్ను విరిచే నిర్ణయమని ఎన్.వి.ఎస్.ఎస్. విమర్శించారు. 'ఇంటికి బీరు %-% ఊరికో బార్' విధానం రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచివేస్తోందని మండిపడ్డారు. హత్యలు, ఆత్మహత్యలు, అనారోగ్యాలు, అత్యాచారాలకు మద్యం మత్తే ప్రధాన కారణమని తెలిపారు. కానీ ప్రభుత్వం మాత్రం 'ఇంటికి బీరు, ఊరికి బార్ %-% అదే మా ఖజానా' అన్న ధోరణి తీసుకుందని విమర్శించారు. మరోవైపు "లిక్కర్ స్కామ్‌లలో తెలంగాణ ముద్రను గుర్తుచేస్తూ.. ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొన్ని కంపెనీలు, ఏజెంట్లు, కొంతమంది రాజకీయ నాయకులు భాగస్వాములుగా ఉన్నారని గుర్తించబడింది. అదేవిధంగా, బీర్ల సేకరణలో ముడుపులు కారణంగా ధరలు పెరిగినట్లు ఆయన వెల్లడించారు. ఈ పరిస్థితి చూస్తే, ప్రభుత్వం ప్రజల శ్రేయస్సును పక్కన పెట్టి, లాభాల కోసమే పనిచేస్తున్నట్టుగా ఉందని ఆయన మండిపడ్డారు.రాబోయే రోజుల్లో మద్యం నియంత్రణ కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమం ప్రారంభించబోతోందని ఎన్.వి.ఎస్.ఎస్. స్పష్టం చేశారు. మద్యం అమ్మకాలను పరిమితంగా, ప్రజల జీవన భద్రతను కాపాడే విధంగా నియంత్రించాలన్నారు. ప్రభుత్వ ఖజానా కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం ఎట్టి పరిస్థితుల్లోనూ సరైన విధానం కాదని ఆయన హితవు పలికారు.

# టిఎల్ఎం ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్



**ప్రజాబలం ప్రతినిధినిజామాబాద్ ఆగస్టు 21** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఎంతో మేలు చేసే (టిఎల్ఎం)టీచింగ్ అండ్ లర్నింగ్ మెటీరియల్స్ ప్రదర్శనను ప్రారంభించిన జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్ గురువారం ప్రారంబించారు.అన్నీ స్థాయిల్లో కూడా విద్యార్థులకు అర్థమయ్యేవిదంగా ఎంతో స్ఫూర్తిగా ప్రదర్శనలున్నాయని, అందుకు అందరూ ఉపాధ్యాయులను అభినందించారు.విద్యాశాఖ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బ నందు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తమ తమ సబ్జెక్ట్ వారిగా, గణితం, భాష, విజ్ఞాన శాస్త్రం బోధన చేయడానికి వివిధ సృజనాత్మక పద్ధతిలోఈ ప్రదర్శన కార్యక్రమం మండల విద్యాధికారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఇందులో ఉపాధ్యాయిని సుజాత ఈ ప్రదర్శనలో గణిత శాస్త్ర అధ్యయనంలో విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిగా విషయం పట్ల శ్రద్ధ వహి%శీ% చే తీరు బాగుంది.అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దుబ్బ ఉపాధ్యాయులు సంతోషి, మరియు లావణ్య కలిసి తమ సబ్జెక్ట్ లు చాలా చక్కగా సృజనాత్మకంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ %=ఎచీ% గౌడ్.. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శ్రీనివాస్ గార్ల పర్యవేక్షణలో మండలంలోనీ వివిధ తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయ,ఎంఆర్పి లు వీటికి న్యాయనిర్ణేతలుగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్కౌంటర్ లకు వ్యతిరేకంగా ఈ నెల 24 న వరంగల్ లో బహిరంగ సభ

## పిఒడబ్లు జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క పిలుపు



**ప్రజాబలం ప్రతినిధి సంగారెడ్డి ఆగస్టు 21** మావోయిస్టులపై జరిగే ఎన్కౌంటర్ లకు వేతీరకంగా ఈ నెల 24 న వరంగల్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చెయ్యండి పిఒడబ్లు జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క పిలుపు నిచ్చారు. ఎన్కౌంటర్ లకు వ్యతిరేకంగా ఈ నెల 24 న వరంగల్ లో బహిరంగ సభ పోస్టర్ ను ఆమె విడుదల చేసారు. మావోయిస్టులపై పోలీసులు జరుపుతున్న యుద్ధం ఆగడం లేదు, పాలకుల యుద్దనితిలో మార్పులేదు,ఒక వైపు మావోయిస్టు పార్టీ 5 నెలలుగా10 ప్రకటనలతో శాంతి చర్చల కోసం మెదవు లతో, అఖిల భారత స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో శాంతి కమిటీలను ఏర్పర్చే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ,చంపేస్తాం,నిర్మూలిస్తాం, అనే భాష తప్ప ఈ దళారీ దోపిడీ పాలకులు,ప్రజాస్వామిక వాతావరణం కల్పించచడంలేదన్నారు. మధ్య భారతంలో శాంతిని నెలకొల్పాలని,ఆదివాసీల జీవించే హక్కులను కాపాడాలని అదే విధంగా మావోయిస్టుల ఉద్యమని కూడా కొనసాగించాలి,అవన్నీ కూడా ప్రజాస్వామ్య విలువలతో కూడిన ప్రజాస్వామిక అంశాలు,వాటిని మోడీ, అమిత్ షా ల ప్రభుత్వం ఎప్పటికైన అమలు చేయాలని ఆమె డిమాండ్ చేసారు.హక్కుల సంఘలకు,నిజనిర్ధారణకు అవకాశాలు కల్పించి జరిగిన అన్ని హత్యకండల పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ జరిపి నేరస్తులను చట్టబద్ధంగా శిక్షించాలని దీని వలన ప్రజాస్వామ వేపువాస్తపై ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుంది,కానీ మోడి ప్రభుత్వం 28 రకాల 7 లక్షల కోట్ల కనిజ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకే ఆదివాసీ ప్రజలపై చేస్తున్న యుద్ధమే " కగర్ ఆపరేషన్ యుద్ధం మని పేర్కొన్నారు.కార్పొరేట్ సంస్థల కనుసన్నల్లోనే, ఈ క్కడ రాజ్యపాలన సాగుతున్నది ,మావోయిస్టు రహిత భారత్ ను నెలకొల్పుతామని కార్పొరేట్ సంస్థలు, ల్యాండ్ మపియ, హై రైన్ ,లిక్కర్, వైట్ కలర్ క్రైమర్స్ తో బడా పెట్టుబడి దార్ల చేతిలో అడివి మొత్తం చిక్కుకొని ఉన్నదిమధ్యబరతంలో ఆదివాసీల హాన నానికి వ్యతిరేకంగా పోరాడుదాం,1990 పే సా చట్టం,2006 అటవీ హక్కుల చట్టాని అమలు చెయ్యాలి,బాస్టర్లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ పోలీస్ బలగాలను,క్యాంపులు వెంటనే ఎత్తి వేయాలి,ఆపరేషన్ కగర్ ను వెంటనే ఆపి వేయాలి,శాంతి చర్చలను కొనసాగించాలి,ఎన్కౌంటర్ పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీలను,జీవించే హక్కును రక్షించాలి,కాల్పుల విరమణ ప్రకటించాలి అని పద్మక్క డిమాండ్ చేసారు.





**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులను, జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గడ్డం గ్యానేశ్వర్, రాష్ట్ర సహాధ్యక్షులు దాస్య నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కోశాధికారి ధనరాజ్ ల అధ్వర్యంలో ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన ఎన్నికలలో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బండారి శంకరయ్య, సహా అధ్యక్షులుగా అల్లెన్ విజయ్, ప్రధాన కార్యదర్శిగా గోపిరెడ్డి విజయ్ కుమార్, కోశాదికారిగా సి. హెచ్. పవన్ సాయి లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిందని రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షులు దాస్య నాయక్ ప్రకటనలో తెలియజేశారు.

ఈ సందర్భంగా గురువారం జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గం యొక్క ప్రొసీడింగ్ కాపీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు అందజేశారు.

# ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు

## ఎకనమిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు హాజరు కానున్న సీఎం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవాళ ఢిల్లీ వెళ్లనున్నారు. సాయంత్రం 6 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళతారు. రేపు మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ తో సీఎం భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రికి వివరించి ఆర్థిక సాయం కోరనున్నారు. సాస్కి తో పాటు పూర్వోదయ పథకం తరహాలో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయనున్నారు. రేపు సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. అదే రోజు రాత్రి సీఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు.

# శారీరకంగా, మానసికంగా, బాగా బలిష్టంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి

## హైదరాబాద్ రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానంద



**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ ఆగస్టు 21** శారీరకంగా, మానసికంగా, బాగా బలిష్టంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానంద అన్నారు.భవిష్యత్ తరాల బాల బాలికలు నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసం ఎలా పెంపొందించుకోవాలి ? అనే అంశంపై "సెమినార్" హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో ముఖ్య అతిథి హైదరాబాద్ రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానందజీ ప్రధాన వక్తగా భవిష్యత్ తరాల పిల్లలు నైతిక విలువలతో కూడిన వారి వ్యక్తిత్వ వికాసం, సర్వతోముఖాభివృద్ధి సభ్య సమాజానికి, దేశ పురోగమనానికి ఎలా దోహదపడుతుందో పలు ఉదాహరణలతో తమ సందేశంలో తెలియ జేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, పిల్లలలో, ఉపాధ్యాయులలో ఆత్మవిశ్వాసము, ఆత్మ నిబ్బరం, దేశభక్తి మొదలైన విషయాల గురించి విశదీకరించారు. ప్రతి విద్యార్థి స్వామి వివేకానంద చెప్పినట్లుగా ఒక సింహం వలె తయారవ్వాలని శారీరకంగా, మానసికంగా, బాగా బలిష్టంగా ఉన్నప్పుడే దేశం బాగా అభివృద్ధి చెందుతుందని స్వామి బోధమయానంద ఉద్ఘాటించారు. వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ బాధ్యులు సూర్యప్రకాష్ భవిష్యత్ తరాలకు వివేకానంద బోధనలను అవగాహన కల్పించినట్లు తమ సంస్థ కృషిని వివరించారు. లక్షణాచారి గారు మాట్లాడుతూ, పిల్లలు స్వామి వివేకానంద బోధనలను అనుసరించాలని వారు నడిచిన మార్గంలో నడిస్తే భవిష్యత్తు చాలా బాగుంటుందని, ఎటువంటి అపోహలకి, అపశృతులకు తావీయకుండా, అవమానాలకి గురికాకుండా, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగాలని తెలియజేశారు. హడుప్సా ప్రధాన కార్యదర్శి మాడుగుల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు సెమినార్ లో పాల్గొనడం మా పిల్లల అదృష్టంగా ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శారద విద్యానికేతన్ వరంగల్ కరస్పాండెంట్ మరియు సేవా సమితి ఆదర్శ ధర్మకర్త శ్రీ సురేష్ గారు రామకృష్ణ సేవా సమితి భవన నిర్మాణానికి స్వామి బోధమయానందజీ సమక్షంలో మరో 50 వేల రూపాయల చెక్కును విరాళంగా అందజేసి విశిష్ట ధర్మకర్త గా ఇవ్వబడిన దాతృత్వం ప్రశంసనీయమైందని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు స్వామి వివేకానంద పోస్టర్ని ఆవిష్కరించారు. హాజరైన విద్యార్థిని విద్యార్థులందరికీ స్వామి వివేకానంద పుస్తకాలతో పాటు వివేకానంద పోస్టర్ని కూడా బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో "హడుప్స" సభ్య విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ కరస్పాండెన్స్, రామా రావు, వెంకట్ రెడ్డి, వెంకటరమణ తదితర ఉపాధ్యాయులు మరియు 8 నుండి 10 తరగతులకు చెందిన బాలబాలికలు దాదాపు 1200 మంది పాల్గొన్నారు. సేవా సమితి బాధ్యులు శ్రీనివాస స్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, కేవి రావు, సూర్య, అరుణ్, విష్ణు, భద్ర, స్వరూప, అంజనీ దేవి, సరోజనమ్మ, లక్ష్మీ రావు, పార్వతి తదితరులు పాల్గొన్నారు. అయితే సెమినార్ ప్రారంభంలో సేవా సమితి సీనియర్ సభ్యులు కీ. శే. ప్రభాకర్ యాదవ్ ఆకస్మిక మరణానికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.







## పనుల జాతర - 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు ఆదేశించారు.



**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చేపట్టిన పనుల జాతర - 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు, డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు, ఏపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో 3.93 కోట్ల వ్యయంతో 1075 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్ %ౘ% గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన దివ్యాంగుల కుటుంబాలను గుర్తించి వారిని సన్మానించాలన్నారు. గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారిశుధ్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సన్మానించాలని తెలిపారు. అలాగే గ్రామంలో స్వచ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యతో పచ్చదనాన్ని పెంపొందించడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను, కుటుంబాలను గుర్తించాలని వారిని కూడా సన్మానించాలని సూచించారు. నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా సన్మానం చేయాలన్నారు. ఫలవనాలు - వనమహోత్సవం కింద ఈత మొక్కలు, తాడిచెట్లు మరియు పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలన్నారు. గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాల కృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వేముకటేశ్వర్లు, అన్ని మండలాల ఎంపిడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పీఆర్ ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొన్న తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య.

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం )** గురువారం రోజున బంజర హిల్స్ లోని చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ కార్యాలయంలో తెలుగు చలనచిత్ర మెగాస్టార్ చిరంజీవి 70వ జయంతి వేడుకలలో భాగంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ దర్శకుడు సూర్య తేజ, పంతం పవన్ ఆహ్వానం మేరకు ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ ఆర్ వి మహేందర్ కుమార్ పటేల్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మున్నూరు జైపాల్ రెడ్డి పాల్గొని బ్లడ్ డొనేషన్ ఇచ్చిన వారికి 2 లక్షల ఇన్సూరెన్స్ పత్రాలు మెమొంటూ అందజేశారు.





ఈ సందర్భంగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ రక్తదానం ఒక మహోన్నతమైన సేవ అని, యువత రక్తదానంలో ముందుండాలని, సమాజం కోసం నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. చిరంజీవి కోవిడ్ సమయములో ఆక్సిజన్ సిలిండర్లు రెండు తెలుగు రాష్ట్రాలలో అందించడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో ఉన్న అన్ని ప్రాంతాలలో ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేసి సేవ చేసుకునే అవకాశం నాకు రవణం స్వామి నాయుడు పిలిచి చెప్పినారని, ఇలా చిరంజీవితో 2008 నుండి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు స్నేహపూర్వక అనుబంధంగా గత 18 సంవత్సరాల నుండి చిరంజీవి ట్రస్టు సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నామని తెలిపారు. చిరంజీవికి 70వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. కొండ దేవయ్య పటేల్ బ్లడ్ డొనేషన్ నిర్వాహకులు సూర్య తేజను శాలువాతో సత్కరించి అందరిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్, జనసేన నాయకులు ఎం. ప్రేమ్ కుమార్, వరప్రసాద్, గ్రేటర్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ ఆర్ వి మహేందర్ కుమార్ పటేల్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మున్నూరు జైపాల్ రెడ్డి పటేల్, యువ నాయకులు మిరియాల ప్రీతం, మరియు సినిమా రంగానికి సంబంధించిన ప్రముఖులందరూ చిరంజీవి అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశములో సంగారెడ్డి లయన్స్ క్లబ్ ఆదర్శ కు ప్రశంసలు



లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ రీజియన్ కో ఆర్డినేటర్ , లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ సభ్యులు మరియు ప్రాథమిక వ్యవసాయ కో ఆపరేటివ్ సొసైటీ (PACS)పుల్కల్ అధ్యక్షులు

లయన్స్ శ్రీమతి & శ్రీ ఉషాశ్రీ, అనంతరావు కులకర్ణి దంపతులు అమెరికా పర్యటన లో భాగముగా

ఉత్తరం అమెరికా(USA) దేశం నందలి ఒక్లహమా మరియు టెక్సాస్ రాష్ట్రములలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఒక్ల హమా మరియు ఒక్ల హమా వెస్ట్ సైడ్ లయన్స్ క్లబ్ లను సందర్శించారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ నిర్వహిస్తున్న విద్య, వైద్య, పర్యావరణ కార్యక్రమములను వివరించినారు.

సంగారెడ్డి క్లబ్ నిర్వహిస్తున్న విద్యా, వైద్య, పర్యావరణ కార్యక్రమాలపట్ల తెలుసుకొని సంతోషమును ప్రకటించినారు.

%ఖూూా% నందలి లయన్స్ క్లబ్ ల సేవాకార్యక్రమాలు ముఖ్యముగా

5 గ్లోబల్ కారకాలు (గ్లోబల్ కారకాలు 1.మధుమేహం, 2.విజన్, 3.హంగర్, 4.ఎన్విరాన్మెంట్ మరియు. 5)చైల్డ్ హుడ్ క్యాన్సర్ )

స్థానిక పాఠశాలల లోని విద్యార్థులకు (Eye Vision) కంటిచూపు, మరియు అందత్వము, Environment (పర్యావరణం,)విషయముల లో

ముఖ్యముగా దృష్టి మరియు వినికిడి లోపం ఉన్నవారికి గుర్తించి సహాయం చేయడానికి అంతర్జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా ప్రాజెక్టులకు సహకరించడం వంటి కార్యక్రమములకు ఈ క్లబ్ లు ఆదర్శం. ప్రతి నెల మంగళవారం రోజు ఒక్ల హొమా క్లబ్ వారి మీటింగ్ ఉంటుంది మరియు ప్రతి గురువారం రోజు వెస్టుసైడ్ క్లబ్ వారి మీటింగ్ ఉంటుంది.



ఈ సమావేశములలో పాల్గొని జరిగే కార్యక్రమములను పరిశీలించినారు. ఈ సందర్భముగాక్లబ్ అధ్యక్షులు డేవిడ్ వుడ్డెల్, క్యాతేయ్ ట్యూటన్ లు మరియు కార్యదర్శి కాతే వాలెయ్ మరియు కోశాధికారులు రిక్ డ్రమ్మండ్మరియు లయన్ కిమ్ టైలర్ లు ఉషాశ్రీ, అనంతరావు దంపతులను ఆహ్వానించి గౌరవించి సన్మానించినారు.

ఈసందర్భముగా డిస్ట్రిక్ట్ చైర్మన్లు పి. రాములు గౌడ్, ఎస్. విజయందర్ రెడ్డి డి. హన్మన్త్ గౌడ్, నాయికోటి రామప్ప,క్లబ్ అధ్యక్షులు పి. రామక్రిష్ణారెడ్డి,జార్జ్ మాథ్యూ, వెంకటేశం గారలు లు కులకర్ణి దంపతులను గారిని అభినందించారు.

## లక్ష కిలోమీటర్ల చేరుకున్న "ఆది" పయనం.

**ప్రజలతోనే పయనం- ప్రజల కోసమే జీవనం.**

**ప్రతిరోజు ప్రజల కోసం పరితపించే నేత ప్రభుత్వ విప్.**

**ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఆది.**

**గెలిచిన 18 నెలల కాలంలోనే ఏకంగా లక్ష 200 కిలోమీటర్ల ప్రజాసేవ కోసం పయనం.**



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** సాధారణంగా ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకుంటేనే చాలు, కొన్ని నెలల్లోనే ప్రజలకు దూరమవుతారు. ఇంకా కొందరు పట్నంలో ఉండడానికి ఇష్టపడుతూ నియోజకవర్గ ప్రజలను అడపా, దడపా కలుస్తూ ఉంటారు. కానీ ఎన్నికల సమయంలో చూపిన తపన, ఎన్నికల అనంతరం కూడా మానని నాయకుడు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

ప్రతిరోజు ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజల సమస్యలు వింటూ. వాటికి పరిష్కారం చూపిస్తూ, గ్రామాలు, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అందరితో కలిసి ఆచరణాత్మక నాయకత్వం ఆయనది. ఇది ఆయన ముద్ర వేసుకున్న న్యాయకత్వ శైలి.

విరామం లేని వృత్తి జీవితం, నిరంతర ప్రజా పరిచయం, విశ్రాంతి లేని ప్రజాసేవ, ఇవన్నీ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిత్య జీవితంలో ఒక భాగంగా మారాయి.

ప్రజలే దేవుండ్లు అన్న విలువను నమ్మి, వారి కష్టాలను తనివిగా భావిస్తూ, ప్రజల ఇంటి చేరువలో అడుగుపెట్టి వారి మధ్య జీవించే నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులై, మరింత బాధ్యతతో తన పాత్రను నిర్వహిస్తున్నారు.

ఇలాంటి నాయకులు రాజకీయాల్లో ఉన్నప్పుడు, ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉంటుంది. ప్రజల పట్ల ఆయన చూపే అపారమైన నిబద్ధతకు, గతంలో ఎమ్మెల్యేను కలవాలంటే ఎక్కడ ఉంటాడో కూడా తెలియని పరిస్థితి నుండి నేడు ఎమ్మెల్యే నే తన గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలను తెలుసుకోవడం పట్ల ఒకింత ప్రజల ఆయన పట్ల మంత్రముగ్ధులు అవుతున్నారు.

## పాఠశాల సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలి.

## ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు జూలపల్లి మనోజ్ కుమార్ డిమాండ్.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, వీర్నపల్లి, ( ప్రజాబలం ),** గ్రామీణ ప్రాంతాల నుండి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సమయానికి అనుకూలంగా రాజన్న సిరిసిల్ల డిపో బస్సులను నడపాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం రెండు గంటల పాటు మద్రిమడ్ల - ఎల్లారెడ్డిపేట వెళ్లే ప్రధాన రహదారిపై విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జూలపల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉదయం వేళ ఆర్టీసీ బస్సులను పాఠశాల సమయానికి అనుకూలంగా నడపకపోవడం వల్ల మండల కేంద్రంలో విద్యనభ్యసించే విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల సమయానికి విద్యార్థులు పాఠశాలలకు చేరుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ కు అనేక వినతి పత్రాలు అందజేసినప్పటికీ డిపో మేనేజర్ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలల సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలి.

## బోయినపల్లి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత.

## మానవతావాదులు ఆర్థిక సాయం అందించడానికి ముందుకు రావాలి.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్న పేట గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ఎదురుగట్ల మల్లయ్య కుటుంబానికి చెందిన పెంకుటిల్లు గత వారం, పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రత్నంపేట గ్రామపంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్న మల్లయ్య దంపతుల ఇల్లు పూర్తిగా వర్షాలకు కూలిపోవడం జరిగింది. దంపతులిద్దరూ రోడ్డు మీదికి వచ్చిన పరిస్థితి ఏర్పడింది. ఎదురుగట్ల మల్లయ్య దంపతుల కుటుంబం పూర్తిగా పేదవారు కావడం వల్ల కూలీకి పోయిన ఇల్లును మరమ్మతులు కూడా చేసుకునే ఆర్థిక స్తోమత వారికి లేదు. ప్రతిరోజు భార్యాభర్తలు కూలి చేసుకుంటేనే బ్రతికే పరిస్థితి కాబట్టి ప్రభుత్వ అధికారులు స్పందించి, జిల్లా అధికార యంత్రాంగం ఎదురు గట్ల మల్లయ్య కుటుంబాన్ని, ఇల్లు నిర్మాణానికి సరిపడే ఆర్థిక సాయం అందించాలని, అలాగే మానవతవాదులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని, ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలకవర్గాలకు, అధికార యంత్రంగానికి మండల సిపిఎం పార్టీ పక్షాన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఎదురుగట్ల మల్లయ్య ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని బోయినపల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ఆధ్వర్యంలో కొంత మొత్తం తక్షణ ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షుడు రామంచా అశోక్, మరియు రత్నంపేట గ్రామస్తులు, గాజుల రాంబాబు, అత్తెన నరసయ్య, కల్లపల్లి కృష్ణమూర్తి, రామంచ ప్రభాకర్, పర్లపల్లి అంజయ్య, రామంచ దుర్గయ్య, మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

# వచ్చే ఎన్నికల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

**కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు**
**కార్యకర్తలను గెలిపించే బాధ్యత మాది**
**త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ**
**బీజేపి,బిఆర్ఎస్ రెండూ కలిసి ఓట్ చోరీ చేశాయి**
**సింగిల్ విండో చైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరిక**
**పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అద్దంకి దయాకర్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**







**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 21 (ప్రజాబలం ప్రతినిధి)**రానున్న ఎన్నికల్లో కార్యకర్తలను సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా గెలిపించే బాధ్యత తమదేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అద్దంకి దయాకర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ ప్రసంగాన్ని కార్యకర్తల మధ్య కూర్చొని వీక్షించారు.రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణ దేవా రావు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అద్దంకి దయాకర్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.యూరియా పై కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి కావాలనే బతనం చేస్తున్నారని 10 సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కనీస సోయి లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.యూరియా సరఫరా కేంద్రం పరిధిలోకి వస్తుందని కానీ కేటీఆర్ బిజెపి పై ఎలాంటి ఆరోపణలు చేయకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బధనం చేస్తున్నారని నిన్న మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపికే సపోర్ట్ చేస్తా అన్న చెందాన మాట్లాడారని తెలిపారు.

అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయ చైతన్యానికి ప్రతీక అని అన్నారు. చిన్న జిల్లా అయినా పిసిసి పదవుల కోసం తీసుకున్న అప్లికేషన్లలో రాష్ట్రవ్యాప్తంగా కంటే సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 1700 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు.రానున్న రోజుల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కళ్ళలో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే ప్రతి ఎన్నికల్లో వారికి గెలుపులో మేము భాగస్వామ్యం అయితామని అన్నారు.మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ పదవుల్లో మహిళలకు కూడా పెద్ద పీట వేస్తామని అన్నారు.కొత్త పాత అని తేడా లేకుండా అందరికీ అవకాశాలు వస్తాయని అన్నారు. బీజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాష్ట్రంలో ఓట్ చోరీ చేశాయని అన్నారు.దానికి నిదర్శనమే 2018 ఎన్నికల్లో మేము ఓడిపోవడానికి కారణమని ప్రస్తుతం గత ఎన్నికల సుప్రీంకోర్టులో కేసు ఇంకా నడుస్తుందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ఎన్నికలను మోడీ అనుమతితో కేసిఆర్ ఒక సంవత్సరం ముందుగానే జరిపి వోట్ చోరీని టెస్టు చేశారని అన్నారు.బీజెపి ప్రభుత్వంలో ప్రతిపక్షాలు ఎక్కడ బలంగా ఉన్నాయో అక్కడ ఓట్ల చోరీ చేస్తూ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని అన్నారు.మొన్నటి ఎన్నికల్లో చావు తప్పి లొట్ట పోయినట్లుగా సీట్లతో ఇతరుల సపోర్ట్ తో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యిందని, కేంద్రంలో చంద్రబాబు నితీష్ కుమార్ తోక జాడిస్తే తమ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోవాలని అన్నారు. కేటీఆర్ ఓట్ల చోరీపై మాట్లాడకుండా యూరియా కొరతపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన బిజెపి ఎంపీ ఎన్నికల్లో 8 సీట్లు గెలిచిందని 36 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన బీఆర్ఎస్ పార్టీ 0 సీట్లకే ఎలా పరిమితమైందని ప్రశ్నించారు.పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కేసీఆర్ హరీష్ రావు కవిత ముఖ్యమంత్రి పీఠం కోసం తమలో తమ కొట్టుకుంటున్నారని నేనేమి తక్కువ అన్నట్లు నాలుగో సింహం సంతోష్ రావు కూడా పోటీ పడుతున్నారని అన్నారు.తెలంగాణ పదాన్ని పార్టీ నుంచి తొలగించిన నాడే తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పేగు బంధం తెగిపోయిందని రాష్ట్రంలో ఏం చేయలేని కెసిఆర్ బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవాలని చూశారని అన్నారు.రానున్న 10 సంవత్సరాలే కాకుండా మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పుర ప్రముఖులు ,మహిళా నాయకురాలు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి. ప్రభుత్వ విప్ ఆది.

**ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు వినాయక నవరాత్రి ఉత్సవాలు.**
**సెప్టెంబర్ 6న వేములవాడలో గణేష్ నిమజ్జనం వైభవంగా జరిగేలా ఏర్పాట్లు.**
**ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు.**





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ టెంపుల్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనం ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే లతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ సంవత్సరం జరగనున్నాయని, వీటికి తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కథ ఏడాది పోలీస్ శాఖ ద్వారా సుమారు 300 రిజిస్ట్రేషన్ చేసుకొని, 100 రిజిస్ట్రేషన్ లేకుండా మొత్తం 400 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు, ఈసారి విగ్రహాలు మరింత పెరగవచ్చు అని తెలిపారు. నిమజ్జన సమయంలో ఇబ్బందులు రాకుండా అవసరమైన పెద్ద క్రేన్లు ముందుగానే ఏర్పాటు చేయాలని అధికారులను ప్రభుత్వ విప్ ఆదేశించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు దృష్టిలో ఉంచుకొని ఆలయకుడి చెరువులో నిమజ్జనం భక్తి భావంతో బ్రహ్మాండంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ అభివృద్ధి సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అతను ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.

నిమజ్జనంకు గణేష్ వాహనాలు వచ్చే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల, నిమజ్జనం సందర్భంగా డీ.జే, క్రాకర్స్ కు అనుమతి ఇవ్వవద్దన్నారు. నిమజ్జనం వద్ద లైటింగ్, త్రాగునీటి సరఫరా, బ్యారికెట్లు వంటి ఏర్పాటు చేయాలన్నారు.

నిమజ్జనం పాయింట్ వద్ద అవసరమైన గజ ఈతగాళ్లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ గణేష్ మంట పాలలోని విగ్రహాలకు జి.పి.ఎస్, జియో ట్యాగింగ్ తో సహా పంటపాల వివరాల అందించాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్లో అవసరమైన రోడ్డు మరమ్మతులు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారియకేడ్లు ఏర్పాటు, మెడికల్ క్యాంప్, సాంస్కృతిక కార్యక్రమాలు, మొబైల్ టాయిలెట్ సదుపాయాలను కల్పించాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్, బెల్టు షాపులు మూసివేయాలన్నారు.

వినాయక నిమజ్జనానికి వినియోగించ వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రతి గణేష్ విగ్రహానికి టోకెన్ అందించి, నిమజ్జన సమయంలో వాటి మూమెంట్ మానిటరింగ్ చేయాలన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద ఉన్న చెత్త, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ప్రతి గణపతి విగ్రహం మండపం నుంచి నిమజ్జన పాయింట్ కు తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎక్కడ కూడా వైన్స్ అమ్మడానికి వీలులేదని, బెల్ట్ షాపుల పట్ల కూడా ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

వినాయక నిమజ్జనం సజావుగా జరిగేలా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు. పెద్ద విగ్రహాల తరలింపు రూట్లను ముందుగా పరిశీలించి, అక్కడ ఎటువంటి కేబుల్ వైర్, ఇంటర్నెట్ వైర్స్, విద్యుత్ తీగలు అడ్డు రాకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ సంబంధిత అధికారులకు సూచించారు.

నిమజ్జనం పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం మానిటరింగ్ ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు పాటించాలని, నిమజ్జనం త్వరగా జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం ఫీల్డ్ విజిట్ చేసి నిమజ్జన పాయింట్లను పరిశీలించారు.

అనంతరం క్షేత్రస్థాయిలో గుడి చెరువు పరిసరాలను పరిశీలించి అధికారులకు ఏర్పాట్లపై తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో ఆలయ ఈవో రాదా బాయి, జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, జిల్లా ఫైర్ సర్వీసెస్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి, సెస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఉధృతి..

## దుమ్ముగూడెంలో రాకపోకలకు అంతరాయం

పినపాక, ఆగస్టు 21 తూరుబాక వద్ద తాత్కాలిక డైవర్షన్ రహదారిపై వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాలకు ఈ రహదారే ప్రధాన మార్గం. అధికారులు వాహనాలను ఆంధ్రలోని ఎటపాక నుంచి ములకపాడు వరకు మళ్లించారు. గోదావరి వరద పెరగడంతో పర్ణశాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచి రాకపోకలు స్తంభించాయి.

## పాలకుర్తిలో ఘనంగా సోమేశ్వర స్వామి మాస కళ్యాణం

పాలకుర్తి, ఆగస్టు 21 పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మహా వైభవోపేతంగా మాస కళ్యాణం జరిగింది. మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని తరించారు.

## ప్రజలకు మిషన్ భగీరథ అధికారులు విజ్ఞప్తి

భూపాలపల్లి, ఆగస్టు 21 జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భీమ్‌ఘనపూర్ చెరువులో మట్టి నీళ్లు అధికంగా చేరాయి. దీనివల్ల కోణంపేట వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లో నీటి శుద్ధి ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతోంది. ఫలితంగా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాబట్టి, ప్రజలందరూ తాగునీటిని తప్పనిసరిగా కాచి, చల్లార్చి, వడపోసుకుని తాగాలని విజ్ఞప్తి చేశారు.

## జాతీయ రహదారిపై యూరియా కోసం రాస్తారోకో నిర్వహించిన రైతులు

నర్సాపూర్, ఆగస్టు 21 నర్సాపూర్ మండల కేంద్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా యూరియా అందుబాటులో లేకపోవడంతో, రైతులు గురువారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ లింగం, రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తమకు సరిపడా యూరియా సరఫరా చేసే వరకు ఆందోళన విరమించేది లేదని రైతులు స్పష్టం చేశారు.

## గిరిజన బాలికల పాఠశాల సందర్శించిన ఎమ్మెల్యే ఆదినారాయణ

అశ్వారావుపేట, ఆగస్టు 21): అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం సందర్శించారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి, విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ, వారికి అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి

# జిల్లాలో డి.జేలు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంలపై పూర్తి స్థాయిలో నిషేధం.

### జాతీయ మెగా లోక్ ఆధాలత్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి
### నేర సమావేశంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్





**రాజన్న సిరిసిల్ల జిల్లా , ఆగస్టు 21 (ప్రజాబలం ప్రతినిధి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ స్టేషన్ల యొక్క పనితీరును,కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న కాలంలో దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు,సి.ఐ లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచు సందర్శిస్తూ నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారులపై ధర్నాల పేరుతో ప్రజారవాణాకు,సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,పెట్రోలింగ్ చేసే సమయంలో,అనుమానిత వ్యక్తులను,పాత నేరస్తులను,రౌడి షీటర్స్ ని తనిఖీ చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు.

జిల్లాలో గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పిడిఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. సెప్టెంబర్ 13 న జరిగే జాతీయ మెగా లోక్ ఆధాలత్ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేల అవగాహన కల్పించాలని,గుర్తించిన పెండింగ్ కేసులల్లో అన్ని పరిష్కరం అయ్యే విధంగా ప్రతి అధికారి కృషి చేయలని సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్.ఐ లు,ఇన్స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని,ఈవిషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. విగ్రహాల ప్రతిష్టపన నుండి నిమార్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలాల వారిగా నిమార్జనం జరిగే ప్రదేశాలను గుర్తించి భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. గణేష్ మండపాల వద్ద, శోభాయాత్రలో డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. గణేష్ మండపాల వద్ద,శోభాయాత్రలో నిబంధనలు విరుద్ధంగా డి.జే లు,అధిక శబ్దాలు చేసే సౌండ్ సిస్టంల పై పూర్తి స్థాయిలో నిషేధం ఉందని,నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తే డి.జే యజమానులతో పాటు మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరం మేరకు చిన్న స్పీకర్లు పోలీస్ వారి అనుమతితో ఏర్పాటు చేసుకోలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు,ఆర్.ఐలు,ఎస్.ఐ కు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి అన్నం మెతుకుపై ఎవరికి చెందాలో రాసిపెట్టి ఉంటుంది.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.
### అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం పారవేయవద్దు, పంచి పెడదాం.
### సాయంత్రం వేళల్లో కూడా ఆగని అన్నదాన సేవలు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని అమృత నర్సింగ్ హోమ్ డాక్టర్ ముసుకు ఆనంద రెడ్డి కి సంబంధించిన ఒక ఫంక్షన్ నందు మిగిలిన ఆహార పదార్థాలను తీసుకుని వచ్చి రాజన్న ఆలయం వద్ద దాదాపు 400 మంది పేదలకు, అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అంతేకాకుండా మీ ఇంట్లో గానీ, ఫంక్షన్ హాల్లో గాని ఆడ పదార్థాలు ( కూరగాయల వంటకాలు మాత్రమే) మిగిలిపోతే పార వేయకుండా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందిస్తే వారు పంపమన్న చోటికి పంపించండి. అట్టి ఆహార పదార్థాలు ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేస్తారని, అన్నం పారవేయవద్దు పంచిపెడదాం అన్న కాన్సెప్ట్ తో ముందుకు వెళ్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి సంవత్సరం అందించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వోద్యాలా. వేణు, గజ్జల శ్రీనివాస్, నక్క వేణు, పసుల శ్రీధర్, గుమ్మి పవన్ కుమార్, వాసాల రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే పూజించాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు బిఆర్ఎస్వి నాయకులు అఖిల్ అందజేశారు,రాబోయే వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హాని చేయని మట్టి వినాయకులను పూజించి ప్రకృతిని కాపాడాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో రూపొందించిన వినాయక విగ్రహాలతో నీరు,నేల కలుషితం అవుతుందని కావున ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించాలని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు,కార్యక్రమంలో నాగేష్ ఉన్నారు.

## వర్షాకాలం విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి

### ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/బీసీ వెల్ఫేర్ అడ్వైసర్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అడ్వైసర్ కమిటీ సమావేశం నిర్వహించారు,వసతి గృహాలలో నూతన విద్యార్థుల ప్రవేశం కొరకు మరియు స్థితిగతుల పై చర్చించారు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని వసతి గృహాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచించారు,ప్రైవేట్ భవన్ లో వసతి గృహాలు ఉన్నందున విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ భవనాలు మంజూరుకు కృషి చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు,విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయ్యదని,విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు,కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్,వసతి గృహ సంక్షేమ అధికారులు కృష్ణ ,కవిత,మంజుల, గౌస్ హష్మీ

## వోక్సన్ యూనివర్సిటీలో మిషన్ పరివర్తన కార్యక్రమం

### మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన మరియు
### నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమము




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/గురువారం నాడు మహిళా శిశు వికాలంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామంలో గల వోక్సన్ యూనివర్సిటీ ,విద్యార్థినీ విద్యార్థులకు గురువారం అవగాహనా కార్యక్రమము నిర్వహించారు,ఈ సందర్భంగా సౌజన్య, సెక్రటరి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మాట్లాడుతూ ఎన్డిఎస్పీ చట్టం పై అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాల సరపరా ముఠాలు ప్రధానంగా విద్యార్థుల నే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసి వారి ద్వారానే మాదకద్రవ్యాల సరపరా చేస్తున్నారని, విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు,సంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలితా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయముతో తెలంగాణా ప్రభుత్వము “మిషన్ పరివర్తన” కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు. ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న “నషా ముక్త్ భారత్ అభియాన్” హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది,ఈ కార్యక్రమంలో వోక్సన్ యూనివర్సిటీ డైరెక్టర్ శశికాంత్,ఉపాధ్యాయ యూనివర్సిటీ డీన్ అన్నంనేని శ్రీలత, శ్రీధర్ డైరెక్టర్ అండ్ సెక్యూరిటీ, కంకోల్ మెడికల్ ఆఫీసర్ రాణి, ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, జగదీశ్వర్ పోలీస్ అధికారి మహిళా జిల్లా సాధికారత సమాన్వయకర్త పల్లవి,మరియు మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల చిన్న చూపు వద్దు...

### జాతీయ వృద్ధుల దినోత్సవం
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జాతీయ వృద్దుల దినోత్సవం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం గురువారం నాడు ది గ్రేస్ వృద్ధాశ్రమం,సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది,ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు,2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్ “ సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం “మన సమాజంలోని వృద్ధుల దృక్పథాలు,అనుభవాలు మరియు జ్ఞానాన్ని గుర్తించడం మరియు విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య వృద్దులు, ది గ్రేస్ వృద్ధాశ్రమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథ తో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మి మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..' అంటూ మంచి బీట్‌తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుంది ఈ పాట.

## 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యే సినిమా



శివ కందుకూరి హీరోగా 'చాయ్ వాలా' అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రాని కి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహించారు. బుధవారం ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ .. "చాయ్ వాలా' అందరికీ కనెక్ట్ అయ్యే టైటిల్. కథను నమ్మి ఈ ప్రాజెక్ట్‌ను చేశారు. థియేటర్లోనే వదిలేయకుండా ఇంటికి తీసుకెళ్లేలా ఉండే చిత్రాలు హిట్ అవుతాయి. 'చాయ్ వాలా' చిత్రాన్ని చూసిన తరువాత ఎ మోషన్‌తో బయటకు వెళ్తారు"అని అన్నారు. శివ కందుకూరి మాట్లాడుతూ .. "ఈ చిత్రాన్ని చూసి వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ తండ్రితో కాసేపు మాట్లాడతారు. థియేటర్ నుంచి ఓ మంచి ఎమోషన్‌తోనే బయటకు వస్తారని మాత్రం కచ్చితంగా చెప్పగలను"అని పేర్కొన్నారు. దర్శకుడు ప్రమోద్ హర్ష మాట్లాడుతూ "నేను రాసుకున్న పాత్రలు, కథ నుంచే 'చాయ్ వాలా' టైటిల్‌ను తీసుకున్నాను. ప్రతీ మనిషి జీవితంలో జరిగే సంఘటనలే మా చిత్రంలో ఉంటాయి. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా మా సినిమా ఉంటుంది" అని తెలిపారు. నిర్మాత వెంకట్ ఆర్. పాపుడిప్పు మాట్లాడుతూ .. "ఈ మూవీలోని కొన్ని సీన్లను చూసినప్పుడు నా కంట్లోంచి నీళ్లు వచ్చాయి. ఇదొక సెన్సిబుల్ లవ్ స్టోరీ. అందరినీ ఆకట్టుకునేలా ఈ మూవీని తీశాము"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేజు అశ్విని, రాజీవ్ కనకాల, రాజ్ కుమార్ కసిరెడ్డి పాల్గొన్నారు.

### ఎందరో నటులది అదే పరిస్థితి

చిత్రసీమలో కష్టపడి పనిచేస్తేనే అవకాశాలు లభిస్తాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక వామికా గబ్బి. వైవిధ్యమైన కథలతో ప్రయాణం చేస్తున్న ఈమె.. ఇటీవలే 'భూల్ చుక్ మాఫ్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం అడివి శేష్ సరసన 'జీ 2'తో బిజీగా గడుపుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వామిక తను ఎంచుకొనే పాత్రలు, సవాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "చిత్రసీమలో ఎంత కష్టపడి పనిచేసినా.. పరిస్థితులు అన్యాయంగా మనకు అనుకూలంగా ఉండవని కొన్నేళ్ల తర్వాత తెలుసుకున్నా. ఇక్కడ ఇలాగే ఉంటుందని అర్థం చేసుకున్నా. ఎందుకంటే కొంతమందికి కష్టపడకుండానే అవకాశాలు వరుస కడుతుంటాయి. మరికొందరికి ఆ అవకాశాలు లభించాలంటే చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. నేను కూడా కష్టపడి పనిచేయాలని.. అప్పుడే అవకాశాల్ని పొందగలనని అర్థమైంది. ప్రస్తుతం ఈ దిశగానే అడుగులు వేస్తూ దాని కోసం కృషి చేయడం ప్రారంభించాను". "ఇన్నేళ్ల నా సినీ ప్రయాణంలో నేనెప్పుడూ పూర్తి స్థాయి కామెడీ చిత్రాల్లో నటించలేదు. అందుకే ఇటీవలే విడుదలై 'భూల్ చుక్ మాఫ్'లో చాలా సవాళ్లు ఎదుర్కొన్నా. నేను నటించిన 'ఖుఫియా' కూడా సవాలుతో కూడుకున్న చిత్రమే. ఇందులో నేను తల్లిగా నటించాను. చిన్నప్పుడు ఒక తల్లి తన బిడ్డ పట్ల ఎలా ప్రవర్తిస్తుందో ఎంత ప్రేమగా ఉంటుందో నాకు తెలియదు. అందుకే ఆ పాత్రలో ఎలా నటించాలో అర్థమయ్యేది కాదు. అప్పుడు మా అమ్మ, అమ్మమ్మ, అత్తతో మాట్లాడి వారి అనుభవాల్ని తెలుసుకున్నా. నా కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన పాత్ర ఇదే".

## అందుకే సినిమాలు తగ్గించాను



నటిగానే కాకుండా నిర్మాతగానూ సరికొత్త కథలను ప్రేక్షకులకు అందిస్తూ అగ్ర కథానాయిక సమంత ప్రశంసలు అందుకుంటున్నారు. తాజాగా ఈ బ్యూటీ ప్రముఖ మ్యాగజైన్ 'గ్రాజియా ఇండియా' లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై మెరిసిన విషయం తెలిసిందే. ఎన్ని సినిమాలు చేశామనేది కాదని.. ఎంత మంచి చిత్రాలు తీశామనేది ముఖ్యమని సమంత చెప్పారు. 15 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటోన్న ఆమె ప్రస్తుతం సినిమాలతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. "గతంతో పోలిస్తే ఇప్పుడు నాలో ఎంతో మార్పు వచ్చింది. గొప్ప పనులు చేసే స్థాయికి చేరుకున్నాను. ఫిట్‌నెస్, సినిమాలు రెండిటిపైనా దృష్టిపెట్టాను. మంచి సినిమాలు, సిరీస్‌లలో భాగమయ్యాను. అవన్నీ కేవలం ప్యాషన్ కోసమో, గుర్తింపు కోసమో చేసేవి కావు. అన్నీ నా మనసుకు దగ్గరగా ఉన్న కథలే" "తక్కువ ప్రాజెక్ట్‌లు చేయాలని నిర్ణయించుకున్నా. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నా. ఇకపై ఒకేసారి ఐదు సినిమాలు చేయను. నా శరీరం చెప్పేది వినాలని తెలుసుకున్నా. అందుకే పనిని తగ్గించుకున్నా. కానీ, తక్కువ చేసినప్పటికీ ప్రేక్షకుల మనసుకు నచ్చే వాటితోనే పలకరిస్తాను. ప్రాజెక్ట్‌ల సంఖ్య తగ్గింది.. కానీ, వాటి నాణ్యత కచ్చితంగా పెరుగుతుంది" అని చెప్పారు. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత అందులో వచ్చే ప్రశంసలతో పాటు విమర్శలను కూడా స్వీకరించగలగాలని తెలిపారు. "నేను సామాజిక మాధ్యమాల్లో సాధ్యమైనంత వరకు వాస్తవంగా ఉండడానికి ప్రయత్నిస్తాను. కామెంట్స్‌లో వచ్చే ప్రశంసలకు ఎలా ఆనందిస్తామో.. ట్రోలింగ్, నెగెటివ్ కామెంట్స్‌ను కూడా అంతే హుందాగా స్వీకరించగలగాలి. మీరు దాన్ని కంట్రోల్ చేయగలగాలి కానీ, అది మీ జీవితాన్ని పూర్తిగా నియంత్రించకూడదు" అని తెలిపారు.

## బోల్డ్ సీన్స్‌తోనే నాకు అవకాశాలు



సినిమా ప్రపంచం అనగానే మనకు గుర్తుకొచ్చేది గ్లామర్. హీరోయిన్లకు అవకాశాలు రావాలంటే అందాలు, స్టైల్, హాట్ లుక్స్ ప్రదర్శించాల్సిందే అన్న మాట ఎప్పటి నుంచో వినిపిస్తోంది. కానీ అందాల ప్రదర్శనతో పాటు మంచి నటన, అదృష్టం కూడా కలిసొస్తేనే వారు స్టార్ హీరోయిన్లుగా ఎదుగుతారు. కేవలం గ్లామర్ మీద ఆధారపడితే ఒకట్రెండు సినిమాలకే పరిమితమవ్వాల్సి వస్తుంది. అలాంటి ఉదాహరణలతో పాటు గ్లామర్ లేకుండా కూడా స్టార్ హీరోయిన్లుగా ఎదిగిన సావిత్రి, సౌందర్య లాంటి నటి మణులు ఉన్నారు. నేటితరం ప్రేక్షకులను తన నటనతో కట్టిపడేసిన కీర్తి సురేష్ కూడా తొలినాళ్లలో చాలా పద్ధతిగా కనిపించింది. కానీ ఇప్పుడు పోటీని ఎదుర్కొని అవకాశాలు దక్కించుకోవాలంటే గ్లామర్ కూడా అవసరమని అర్థం చేసుకుంది. ఈ నేపథ్యంలో మిల్కీ బ్యూటీగా పేరు తెచ్చుకున్న తమన్నా భాటియాను ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. అమాయకమైన ముఖకవళికలు, పాలలాంటి శరీర కాంతి, లేలేత అందాలతో తన కెరీర్ ప్రారంభంలో చాలా క్యూట్‌గా కనిపించిన తమన్నా, 20 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో కొనసాగుతోంది. తొలి సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఆమె, కొంతకాలం తర్వాత అవకాశాలు తగ్గిపోవడంతో రూట్ మార్చుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే ఆమె గ్లామర్ వైపు అడుగులు వేసింది. ఆ మార్పే ఆమె కెరీర్‌కు కొత్త ఊపిరి నిచ్చింది. సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా తమన్నా తన గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకుంది. ఐటెం సాంగ్స్‌లో తన హాట్ డ్యాన్స్ మూవ్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. 'జైలర్', వంటి సినిమాల్లో ఐటెం సాంగ్స్ చేసిన ఆమె నార్త్ నుంచి సౌత్ వరకు తన ఫ్యాన్ బేస్‌ను మరింత పెంచుకుంది. ఘాటు రొమాన్స్ సీన్స్, లిప్‌లాక్‌లతో వెండితెరకు వేడి పుట్టించింది. ఇక సోషల్ మీడియాలో అయితే తమన్నా హాట్ హాట్ ఫోటోషూట్స్ రెగ్యులర్‌గా వైరల్ అవుతుంటాయి. ఆమె నడుము అందాలకే ప్రత్యేకమైన అభిమాన గణం ఉందనడం అతిశయోక్తి కాదు.

## షారుఖ్ టెన్షన్ తగ్గించిన ఆర్యన్



బాలీవుడ్ స్టార్ హీరోలకు వారసత్వం అంతగా కలిసి రావడం లేదనేది వాస్తవం. అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ వరస ఫెయిల్యూర్స్ తో సతమతమవుతున్నాడు. నెక్స్ట్ సినిమాకు బయ్యర్లు లేక మళ్ళీ ఓటిటికి వెళ్లే ఆలోచనలో ఉన్నారట. సైఫ్ అలీ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీ ఖాన్ ది సైతం ఇదే సమస్య. ఫ్లాపుల సంగతి పక్కనపెడితే కనీసం యావరేజ్ అనిపించుకునేలా నటించలేకపోతున్నారు. అమితాబ్ బచ్చన్ అంతటి లెజెండరీ స్టార్ కు ఈ తిప్పలు తప్పలేదు. అభిషేక్ బచ్చన్ ఎంత మంచి నటుడు అయినా టాప్ లీగ్ లోకి వెళ్లలేకపోయాడు. తనకంటూ ఫాలోయింగ్ ఏర్పరుచుకోలేదు. ఇప్పుడు షారుఖ్ ఖాన్ వంతు వచ్చింది. కొడుకు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తన డైరెక్షన్ లో రూపొందిన బ్యాడ్స్ అఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్ సెప్టెంబర్ లో రిలీజ్ కానుంది. తాజాగా ట్రైలర్ లాంచ్ జరిగింది. కంటెంట్ చూసిన విమర్శకులు ఆశ్చర్యపోతున్నారు. ఒకప్పుడు నార్కోటిక్స్ కేసులో జైలుకు వెళ్లొచ్చిన కుర్రాడు ఇతనేనా అంటూ షాక్ అవుతున్నారు. హిందీ పరిశ్రమలో ఉన్న గుడ్ అండ్ బ్యాడ్ ని ఈ సిరీస్ ద్వారా ఆర్యన్ ఖాన్ చూపించబోతున్నాడు. ఇతని పనితనాన్ని మెచ్చుకున్న సల్మాన్ ఖాన్, రణ్వీర్ సింగ్ స్పెషల్ క్యామియోలు చేయడం అంచనాలు పెంచుతోంది. ఒకప్పుడు ఇదే ఆర్యన్ వల్ల తప్పు చేసినా చేయకపోయినా కారాగారంలో చూడాల్సి వచ్చి నరకం అనుభవించిన షారుఖ్ ఖాన్ కి ఇప్పుడు పుత్రోత్సాహం దక్కేలా ఉంది. రిలీజ్ వచ్చే నెల కాబట్టి ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రూపం, గొంతు తండ్రి పోలికలను పుణికి పుచ్చుకున్న ఆర్యన్ ఖాన్ కు నటన కంటే దర్శకత్వం మీదే ఎక్కువ మక్కువట. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొడుకు జేసన్ సంజయ్ సైతం ఇదే తరహాలో సందీప్ కిషన్ ని హీరోగా పెట్టి ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. జూనియర్ పవన్ అకీరా నందన్ కూడా యాక్టింగ్ కంటే మ్యూజిక్ మీద ఎక్కువ మక్కువ చూపించడం ఈ మధ్య చూస్తున్నాం.

# శాంతియుత వాతావరణం లో గణేశ్ ఉత్సవాలు మిలాద్-ఉన్-నబీ వేడుకలుఘనంగా జరుపుకోవాలి

**అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్లు**
**8712481799 విద్యుత్ శాఖ**
**9491103108 వైద్య శాఖ**
**కాల్ చేయాలి**
**గణేష్ మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**
**సమావేశంలో పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.**
**ముఖ్యంగా:**
**మండపాల అనుమతుల పై స్పష్టమైన మార్గదర్శకాలు**
**శుభ్రత, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాల ఏర్పాట్లు**
**ట్రాఫిక్ నియంత్రణ, ర్యాలీలకు అనుమతులు**
**డిజిప్లే లిమిటేషన్లు శబ్ద పరిమితులు**
**నిమజ్జన ఘట్టంలో భద్రతా చర్యలు**
**అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా గట్టి బందోబస్తు :**
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా,**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**వినాయక చవితి ఉత్సవాలపై సమన్వయ కమిటీ సమావేశం**



**ఆదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినాయక చవితి ఉత్సవ శాంతియుత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ,, జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) అఖిల్ మహాజన్ అధ్యక్షతన హిందూ సమాజ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా, సామరస్యంతో ఉత్సవాలను నిర్వహించాలనీ, అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సమన్వయం తో పనిచేసి ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు

ఈ ఉత్సవాలను పురస్కరించుకొని చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి హిందూ సమాజ సమితి ఉత్సవ కమిటీ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

ఈ సందర్భంగా , ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం , విద్యుత్ తీగలు, కేబుల్స్ సవరణ వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత 50 సంవత్సరాల నుండి శాంతియుత వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నాయి అని భద్రతాపరమైన చర్యలకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాల వివరాలను తెలియజేయాలని, టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మండపాలు ప్రతిష్ఠించాలని సూచించారు.

మండపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని , మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు.

అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు.

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడ్స్ , ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, టాయిలెట్స్, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు.

ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు.

సమస్యాత్మక ప్రాంతాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మండపాల్లో సానిటేషన్ జరగాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని తెలిపారు .

గణేష్ మండపాల వద్ద సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ ల పై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

గణేష్ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అందరి సమన్వయం తో విజయవంతం చేయాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, డీఎస్పీ జీవన్ రెడ్డి, సబ్ కలెక్టర్ యువరాజ్, , ట్రైనీ కలెక్టర్ సలోని, rdo స్రవంతి, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**ఆగస్టు 21, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** నిర్మల్ పట్టణంలో గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు.

గురువారం ఏఎస్పీ రాజేష్ మీనాతో కలిసి ఆయన పట్టణంలోని బుధవారపేట్ నం.01 గణేష్ మండపం నుండి ఓల్డ్ బస్టాండ్, బాగులవాడ చౌక్ (ఎంఎల్ఏ క్యాంపు ఆఫీస్), గుల్జార్ మార్కెట్, గాంధీ చౌక్ మార్గంగా బంగల్‌పేట్ చెరువు నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో శానిటేషన్, లైటింగ్, త్రాగునీటి సౌకర్యాలు, భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు.

పోలీసు, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య విభాగాలు సమన్వయంతో ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉంటాయని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించి, సహకరించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కింద ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




**ఆగస్టు 21, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కింద ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ వెల్లడించారు.

గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన జనాభాకు విద్య, వైద్యం, మౌలిక ఆర్థిక సదుపాయాలు అందించడంతో పాటు, గ్రామ స్థాయిలో పాలనను బలోపేతం చేయడం అభియాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా గిరిజనులు వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రతీ ప్రభుత్వ పథకం ప్రతి అర్హుడి వరకు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల ద్వారా చైతన్యం తీసుకురావాలన్నారు. 18 లైన్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకు చెందిన 7 మంది మాస్టర్ ట్రైనర్లు హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి పి.రామారావ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ అధికారి జి. రాజ నర్సయ్య, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి సందీప్, వైద్య శాఖ అధికారులు సౌమ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు.



**ఆగస్టు 21, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తెలిపారు.

గురువారం నిర్మల్ రూరల్ మండలం చిట్యాలలోని అభయ కృషి ఎరువులు, విత్తనాల దుకాణాన్ని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా, డీఏపీ సహా అవసరమైన ఎరువులు సరిపడా స్టాక్‌లో ఉన్నాయని వెల్లడించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే ఎరువులను వినియోగించాలని సూచించారు. ప్రతి షాపులో ఎరువుల రేటు చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ నిరంతరం కొనసాగించాలని అధికారులకు సూచించారు.

ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు

### ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నాగరాజు కృషి

వర్ధన్నపేట, ఆగస్టు 21 హైదరాబాద్ జిల్లా నాంపల్లి గాంధీభవన్ లో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేశారు. అవినీతికి తావులేకుండా ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా సమస్యలను స్వీకరించి, వెంటనే పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ఆయనకు మంచి పేరు వచ్చింది. వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

### గణేష్ మండప నిర్వాహకులకు జహీరాబాద్ రూరల్ ఎస్ఐ సూచనలు

జహీరాబాద్, ఆగస్టు 21 సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్ పలు సూచనలతో కూడిన విజ్ఞప్తి చేశారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని, నిబంధనలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించవద్దని

## " దండోరా" నుండి " డాక్టరేట్ " దాకా.....

## "మంద కృష్ణన్న" మార్గనిర్దేశంలో సాగుతున్న"ప్రయాణం"..




నేడు ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇస్రో చైర్మన్ డా.కె నారాయణన్ గారు మరియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగురం గారి చేతుల మీదుగా " డాక్టరేట్ " డిగ్రీ స్వీకరించడం జరిగింది...

ఓయూలో ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ లో Ph.D పూర్తి చేసినందుకు గాను నాకు " డాక్టరేట్" డిగ్రీ ఇవ్వడం జరిగింది

ఒకవైపు ఉద్యమం ప్రయాణం, మరొకవైపు ఉన్నత విద్య ప్రయాణం రెండు ఏకకాలంలో కొనసాగించడానికి శ్రీ మంద కృష్ణ మాదిగ గారి అందించిన ప్రోత్సాహమే ప్రధాన కారణం.

దండోరా ఉద్యమంలో విలువైన స్థానం దక్కింది.

డాక్టరేట్ ద్వారా చదువుల్లో ఉన్నత స్థానం దక్కింది.

ఈ విధంగా మార్గనిర్దేశం చేసిన మంద కృష్ణ మాదిగ గారికి కృతజ్ఞతలు.

అలాగే మా గురువర్యులు ప్రొఫెసర్ A K వాసుదేవ చారి గారికి కృతజ్ఞతలు.

అండగా ఉండి అన్ని విధాలుగా సహకరించిన MRPS MSF మరియు అనుబంధ సంఘాల ఉద్యమ శ్రేణులకు కృతజ్ఞతలు.

మా ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ నాన్ టీచింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు.

మరింత బాధ్యతతో...మరింత విశ్వాసంతో భవిష్యత్ ప్రయాణం వైపు నడుస్తాం...

డా.గోవిందు నరేష్ మాదిగ.

MRPS రాష్ట్ర అధ్యక్షులు.

# బుల్కాపూర్ నాలాను పరిరక్షించండి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 21 ఆగస్టు 2025** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ స్థానిక నాయకులు ప్రాభిప్రాయ సేకరణ సందర్భముగా పుప్పాలగూడ పరిధిలో నిర్మిత మవుతున్న బహుళ అంతస్తు సముదాయాలు అయినటువంటి అపర్ణ జినాన్ మరియు సాస్ ఐవా మద్య గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పరిశీలించడం జరిగినది, దరిమిలా బుల్కాపూర్ నాలాపై కొన్నిచోట్ల సహజ ప్రవాహానికి అడ్డుగా చిన్నపాటి పైపులు వేసి తాత్కాలిక రోడ్లు నిర్మించడం జరిగింది. మురుగునీటి వ్యవస్థను సరి దిద్దకుండా అపర్ణ జినాన్ ప్రక్కగా మురుగు నీటిని హాల్ మార్క్ విసినియా దగ్గర ఉన్న గండిపేట్ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారి పైప్లైన్ మీదుగా తాత్కాలిక మురుగు పారుదల ఏర్పాటు చేయడం జరిగింది. దీని కారణంగా రాబోయే కాలంలో అటు ముష్కిం చెరువు కలుషితం అవడం ఇటు స్థానికులకు మురుగు నీటి కారణంగా పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నది. మంచినీటి పైపు లైనుపై మురుగు నీరు ప్రవహిస్తున్న కారణంగా రాబోయే కాలంలో హైదరాబాదుకు సరఫరా అవుతున్న మంచి నీరు కలుషితమయ్యే ప్రమాదం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం నిర్మితమవుతున్న బహుళ అంతస్తుల సముదాయాల గుండా ప్రవహించే బుల్కాపూర్ నాలాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి సహజంగా ప్రవహించే నీటి అడ్డు కట్టలను తొలగించాలి. బహుళ అంతస్తు సముదాయాలు కొరకు నిర్మించిన రెడీ మిక్స్ ప్లాంట్లు కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించని కారణంగా వాయు కాలుష్యం పెరగడంతో పాటు ప్రక్కనే ఉన్న నీటి వనరులపై కాలుష్య ప్రభావం చూపుతున్నది. అందుకు సంబంధించి మణికొండ మున్సిపాలిటీ అధికారులు, హెచ్.ఎం.డి.ఏ, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, హైడ్రా, కాలుష్య నియంత్రణ మండలి మరియు ఇరిగేషన్ శాఖ వారు సంయుక్తంగా బుల్కాపూర్ నాలాను పరిశీలించి తక్షణమే నాలాను పునరుద్ధించే కార్యక్రమం చేపట్టాలని మరియు పర్యావరణాన్ని కాపాడాలని బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంతోష్, యాలల కిరణ్, ఆరిఫ్ మొహమ్మద్, రాజేంద్రప్రసాద్, దస్తగిర్ తది తరులు సేకరించిన సమాచారం మేరకు ఏకాభిప్రాయం వెళ్ళిబుచుతూ ప్రజా సంక్షేమ కోరి తగిన చర్యలను చేపట్టి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## కస్తూర్బా గాంధీ స్కూల్లో 8 మంది పిల్లలకు వైరల్ ఫీవర్స్



**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల కస్తూర్బా గాంధీ స్కూల్లో 8 మంది పిల్లలకు వైరల్ ఫీవర్స్ వచ్చినట్లు పిహెచ్సి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగరాణి చెప్పారు.

ఇందులో నలుగురు పిల్లలకు జ్వరంతో వాంతులు వచ్చినట్లు చెప్పారు. కస్తూర్బా స్కూల్లో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని, గురువారం స్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ చెప్పారు.

కాగా సోషల్ మీడియా గ్రూపుల్లో ఫుడ్ పాయిజన్ జరిగిందని వస్తున్న సందేశాలపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం కోసం జిల్లా విద్యా శాఖాధికారి రాజేందర్, ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి సునీత, మొగులపల్లి ఎస్సై అశోక్ హుటాహుటిన పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్కూల్ ఎస్ ఓ శైలజను వైరల్ ఫీవర్స్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. సోషల్ మీడియా గ్రూపులో ఫుడ్ పాయిజన్ అయినట్లు వస్తున్న మెసేజిలు ముమ్మాటికీ అవాహస్తమని, పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందొద్దని డిఈఓ రాజేందర్ సూచించారు. హెూటళ్లు నుండి తెచ్చే ఆహార పదార్థాలు అనుమతించొద్దని ఎస్ఓ ఆదేశించారు.



# ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలి



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 21** ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి రాంగోపాల్ పేట డివిజన్ లోని చుట్టాలబస్తీ లో పర్యటించారు. ముందుగా ఇటీవల నాలా వెంట ఉన్న గోడ కూలిన ప్రదేశాన్ని పరిశీలించారు. వెంటనే గోడ నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నాలాలో సిల్ట్ తొలగింపుకు కూడా చర్యలు చేపట్టాలని చెప్పారు. బస్తీలోని పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు వరిగిపోయి, శిథిలావస్థకు చేరాయని, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్స్ ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వెంటనే ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించి నూతనంగా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలను కూడా సరిచేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. స్థానిక వ్యాయామశాల వద్ద రోడ్డు సక్రమంగా లేకపోవడం వలన నీరు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు విన్నవించగా, వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట డిసి డాకు నాయక్, ఈ ఈ సుబ్రమణ్యం, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, ఎస్ ఎన్ డి పి డి ఈ సందీప్, ఎంట మాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కె. కిషోర్, సతీష్ తదితరులు ఉన్నారు.



## మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం

## -బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 21:**వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహెూదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు.



సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు.

అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

ఈ శాంతి కమిటీ సమావేశం లో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్ఐ శివనీతి రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారుల మొద్దు నిద్ర వల్లే సింగూరు కాలువలు తెగిపోతున్నాయి

## అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**అందోల్ నియోజక వర్గం ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లే, సింగూర్ కాలువలు తెగిపోతున్నాయని, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఆరోపించారు, పుల్కల్ మండలం మిన్పూరు వద్ద తెగిపోయిన సింగూర్ కెనాల్ ను బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగూరు కాలువలు అధికారుల నిర్వహణ లోపం, అసంతృప్తి పనులు చేయడంతో గండిపడి వర్షాల వల్ల నీలంతా వృధాగా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, భారీ వర్షాలు కురవడంతో , చెరువులు పొంగిపొర్లుతున్న, అధికారులు తూములు తెరవకపోవడం , స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహ, పర్యవేక్షణ లేకపోవడంతో అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆరోపించారు, నియోజకవర్గంలో అసలు ఇరిగేషన్ శాఖ ఉందా అనే అనుమానం వ్యక్తం చేశారు, సింగూరు కాలువల మూలంగా జిల్లాలోని అత్యధికంగా పంటలు పండే ప్రాంతం, పుల్కల్, ఆందోల్, మండలాల్లో అధిక దిగుబడి వస్తుందని గుర్తు చేశారు, కాలువల నిర్మాణం కోసం కొన్ని కోట్ల రూపాయలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని, మంత్రి దామోదర్ రాజనర్సింహ క్రాప్ హాలిడే ప్రకటించి, రెండు సంవత్సరాలు గడుస్తున్నా, రెండు పంటలు నష్టపోయిన, కాలువల మరమ్మత్తు పనులు పూర్తి కాలేదని విమర్శించారు, లోకల్ బాడీ ఎన్నికల కోసం, జంగల్ కటింగ్ చేసి పనులు అయిపోయాయని, చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు, కాలువలలో పెద్ద పెద్ద మొద్దులు ఉండడంవల్ల, అవి మూసుకుపోయి, నీళ్లు వదలడంతో, కాలువలు తెగిపోతున్నాయని, దీంతో వందల ఎకరాల్లో పంట నష్టం జరుగుతుందని, గత రెండు మూడు రోజుల క్రితం ఈసోజిపేట, ఘటన మరువక ముందే, మిన్పూర్ లో సింగూరు కాలువ తగ్గిపోవడం ఇరిగేషన్ అధికారుల పనితీరు నిదర్శనం అని ఆరోపించారు, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా, దామోదర్ రాజనర్సింహ వ్యవహార శైలి ఉందని ఎద్దేవా చేశారు, ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రి రివ్యూ చేయకపోవడం, కీలక మంత్రి పదవిలో ఉన్న అందులో నియోజకవర్గన్ని గాలికి వదిలేస్తున్నారని, కాలువల పరిస్థితులు ఎలా ఉన్నాయి అని తెలుసుకునే స్థితిలో, ఈ మంత్రికి లేకపోవడం ఆయన పనితీరుకు నిదర్శనమని ఆరోపించారు, భారీ వర్షాలతో నియోజకవర్గ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని, ఎక్కడపడితే అక్కడ, అన్ని మండలాల్లో చెరువులు కట్టలు కొట్టుకు పోవడం అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ఈ పరిస్థితి దాపురించిందని విమర్శించారు, వెంటనే నియోజకవర్గంలో జరిగిన నష్ట నివారణ చర్యలు సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చొరవ చూపాలని ఆయన కోరారు ప్రభుత్వం వెంటనే, కాలువలను, చెరువులను దెబ్బతిన్న రోడ్లను, బాగు చేయాలని డిమాండ్ చేశారు...



# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 21** మొక్కల పెంపకం, పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ. రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన వృక్షశాస్త్ర విభాగం,ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో పలురకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మొక్కలను నాటి పరిరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రటరి డా.కె. గణేష్ , డా. కె రాజేంద్రం, వృక్షశాస్త్ర విభాగాధిపతి సీ. రాజకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్లు డా రవి, రవీందర్, సాయికుమార్, ప్రశాంత్ అధ్యాపకులు, విద్యార్థులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ప్రణవ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 21** వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,దాంట్లో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు.నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని,రోగాల బారిన పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# చెరువుల్లో కి వ్యర్థ జలాలు

## గణపతి డిస్ట్రీలరి పరిశ్రమ నిర్వాహకం

## గుట్టు చప్పుడు కాకుండా విడుదల

## కాలుష్య జలాలు ను పరిశీలించిన ఆర్ ఐ



**అందులో నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట్ 21 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**అందోల్ నియోజకవర్గం మండల కేంద్రమైన చౌటకూర్ సమీపంలోని,గణపతి డిస్టిలరీ పరిశ్రమ నిర్వాహకులు, గుట్టు చప్పుడు కాకుండా వ్యర్థ జలాలను చెరువు కుంటలోకి వదులుతున్నారు, సంగారెడ్డి మండలం గణపతి షుగర్ ఫ్యాక్టరీ నుంచి, మొలసిస్ ను, గణపతి డిస్టీలరీ పరిశ్రమకు తరలిస్తారు, ఇక్కడ లిక్కర్ ఇతర మద్యం తయారు కి ఈ స్పిరిట్ ను వినియోగిస్తారు, దీంట్లో భాగంగానే పరిశ్రమలో ఈ మొలసిస్ ను, పెద్ద ఎత్తున నిలువ చేశారు, వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలను ఆసరాగా చేసుకొన్న పరిశ్రమ యాజమాన్యం రాత్రి వేళల్లో, గుట్టు చప్పుడు కాకుండా వరద ప్రవాహంలో, మొలసిస్ వ్యర్థ జలాలను వదులుతున్నారు, దీంతో పరిశ్రమ సమీపంలోని, కోమటి చెరువు ఈదులకుంటల్లోకి ప్రవహించి, మంచినీరు అంతా కలుషితం అవుతుంది, వర్షాలు కురుస్తుండడంతో, రహస్యంగా రాత్రివేళలో వ్యర్థ జలాలను వదులుతుండడంతో , చుట్టుపక్కల పంట పొలాలు దెబ్బతింటున్నాయని, రైతులు వాపోతున్నారు, ఈ విషయమై రైతులుచౌటకూర్ తహసిల్దార్ అనుదీప్,కు ఫిర్యాదు చేశారు, కలుషిత వ్యర్థ జలాలను పరిశీలించి నివేదిక అందజేయాలని, తహసిల్దార్ అనుదీప్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్, కు సూచించడంతో, ఆయన నీటిని పరిశీలించారు, పరిశ్రమ లోపలి నుంచి వ్యర్థ జలాలు బయటకి వస్తుండటాన్ని, ఆర్ఐ ప్రమోద్, నివేదిక తయారుచేసి తహసిల్దార్ కు అందజేశారు.....

# విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం

## చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 :** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల,వసతి గృహం,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు,తరగతి గదులు, వంటశాల,రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.గడ్ పూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని,వైద్యులు,సిబ్బంది వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.చిన్న గోపాలపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యాబోధన తో పాటు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ర్యాలీ గ్రామంలోని ఎస్.సి. కాలనీలో జ్వరం బారిన పడిన 10 మంది నివాసం ప్రాంతాలను హౌసింగ్ పి.డి. బన్సీలాల్ తో కలిసి పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 :** ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు,సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రహదారులు మంజూరు చేయాలి

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమావేశం అయ్యారు,సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రహదారుల వివరాలు పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు అడిగి తెలుసుకున్నారు,నూతన రహదారుల మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారుల దృష్టికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీసుకెళ్తూ పంచాయతీ రాజ్ మినిస్టర్ దృష్టికి కూడా లేఖ ద్వారా తెలియపరుస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు, రేపు ప్రారంభం కానున్న పనుల జాతర కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆహ్వానం అందించారు,నియోజకవర్గంలోని ప్రధానంగా పూర్తిగా దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతులు చేయాలని అధికారులను కోరారు,కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈఈ యుగేందర్, డిఈ లు దీపక్, సుభాష్ ఉన్నారు.

# వేలాల స్టాక్ యార్డ్ నుండి ఇసుక బజార్ కు ఇసుక తరలించేందుకు అనుమతి మంజూరు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 :** జిల్లాలోని జైపూర్ మండలం వేలాల స్టాక్ యార్డ్ లో ఉన్న ఇసుకను టి.జి.ఎం.డి.సి.సాండ్ బజార్ కు తరలించేందుకు అనుమతి మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేలాల స్టాక్ యార్డులో ఉన్న 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను టి.జి.ఎం.డి.సి.సాండ్ బజార్ కు కేటాయించడం కొరకు సమర్పించిన ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఇసుక బజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, నిరంతర వర్షపాతం కారణంగా జిల్లాలో ఇసుక సేకరణలో అంతరాయం ఏర్పడిందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ముతక ఇసుక అవసరం ఉన్నందున జిల్లాకు పంపిన ప్రతిపాదన మేరకు,నీటిపారుదల శాఖ,టి.జి.ఎం.డి.సి.జిల్లా రికార్డుల ప్రకారం,ప్రస్తుతం వేలాల స్టాక్‌యార్డ్‌లో అందుబాటులో ఉన్న సుమారు 20 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను కేటాయించి రవాణా చేయడానికి అనుమతించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టభద్రుల ఎం.ఎల్.సి. సిహెచ్.అంజిరెడ్డి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 21 :** జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను నిజామాబాద్ -కరీంనగర్ - ఆదిలాబాద్- మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎం.ఎల్.సి.సిహెచ్.అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# అహ్మద్‌గూడ 2బిహెచ్‌కే కాలనీల సమస్యల పరిష్కారానికి చర్యలు కలెక్టర్ మను చౌదరి భరోసా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 21:**దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి స్థానికులకు తెలిపారు.

గురువారం కీసర మండలంలోని దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను జిల్లా కలెక్టరు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ 41 బ్లాకులలో ఉన్న సమస్యలలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా మీ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని కలెక్టరు తెలిపారు. ఎలక్ట్రిసిటి ప్లక్యూవేషన్, ట్రాన్స్ ఫార్మర్లలకు కంచెతో భద్రత, కొన్ని ట్రాన్ఫర్మర్లను వేరే చోటికి మార్చడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు. వర్షం నీరు పోవడానికి పైప్ లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు వారి నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, అదే విధంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్ లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఆడుకోవడానికి పార్కు, ఆట వస్తులు సమకూర్చుడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహారీ ఏర్పాటు చేస్తామన్నారు. 9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని, స్కూలు, బస్తీ దవఖానా, అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటి వారు ప్రతిరోజు వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మీ పరిసరాలను మీరు శుభ్రంగా ఉంచుకుంటే పాములు, తేళ్లురావని స్థానికులకు సూచించారు. ప్రతి ఇంటిలోనికి నీరు వస్తుందని, డ్రెనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధార్మికత, ఆధ్యాత్మిక పెంపొందేలా మీరు కోరిన చోట మందిరం, మసీదు, చర్చి నిర్మించి ఇస్తామని కలెక్టరు సూచించారు. అంతే కాకుండా మీరురెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహించి మీలో కొంత మందిని ఎన్నుకొని వారిద్వారా ప్రస్తుత సమస్యలు కాకుండా భవిష్యత్తులో ఎదురయే సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక, సెల్ టవర్, ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టరు వివరించారు. కలెక్టర్ అన్ని బ్లాకులు కలియ తిరిగి సమస్యలను పరిశీలించి స్పందించినందుకు స్థానికులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా హౌజింగ్ అధికారి రమణ మూర్తి, కీసర ఎంఆర్ఓ అశోక్, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాస్ యాప్ లో నమోదైన వాలంటీర్లకు శిక్షణ జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 21 :** నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందులో నమోదు చేయబడిన వాలంటీర్లకు త్వరలో శిక్షణ అందించి చదువు నేర్పే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సెర్ప్ జిల్లా స్థాయి స్త్రీ నిధి సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సాంఘిక సంక్షేమ అధికారి దుర్గాప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒకరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిరక్షరాస్యులైన వారి వివరాలతో పాటు వాలంటీర్ల వివరాలను ఉల్లాస్ యాప్ లో నమోదు చేయడం జరిగిందని, త్వరలో వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి చదువు నేర్పే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఉల్లాస్- నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతోపాటు కీలక జీవన నైపుణ్యాలు,ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారిని గుర్తించి వారిని టాస్ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ లో నమోదు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, స్త్రీనిధి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రవరం సింగిల్ విండో చైర్మన్. రేగులపాటి కృష్ణదేవరావు.

## పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆయనకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

రేగులపాటి కృష్ణదేవరావు తండ్రి రేగులపాటి పాపారావు గతంలో సిరిసిల్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచి, తదనంతర పరిణామాలలో టిఆర్ఎస్ పార్టీలో చేరి, శాసనసభ ఎన్నికలలో సిరిసిల్ల నియోజకవర్గం నుండి టి ఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైనారు. అప్పటినుండి రేగులపాటి పాపారావు క్రియాశీల రాజకీయాల నుండి వయసు రిత్యా క్రమక్రమంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన రేగులపాటి కృష్ణదేవరావు మాట్లాడుతూ గతంలో వేములవాడ ఎమ్మెల్యేలు గెలిచినవారు కనీసం చూద్దామంటే కనిపించలేదని, కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి నేడు కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.




# కొదురుపాక అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా సంక్షేమ అధికారి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఐ సి టి ఎస్ పరిధిలోని బోయినపల్లి మండలం కొదురుపాక సెక్టర్ అంగన్వాడి 1 మరియు 4వ కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇచ్చట అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు, బాలింతల, గర్భిణీల రిజిస్టర్ చెక్ చేశారు. మరియు పిల్లలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాలు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు సక్రమంగా అందజేయాలని ఎటువంటి పొరపాట్లు చేయకూడదని టీచర్లకు మరియు పిల్లలకు, తల్లులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుదురుపాక ఒకటవ మరియు నాలుగవ సెంటర్ అంగన్వాడి టీచర్లు పద్మ, చంద్రకళ, ఆయలు గర్భిణి స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ స్టేషన్‌లో గూడ్స్ రైలు బీభత్సం

వరంగల్ ఈస్ట్, ఆగస్టు 21 వరంగల్ రైల్వే స్టేషన్‌లో గురువారం గూడ్స్ రైలు రివర్స్ అవుతుండగా, స్టేషన్ ముందున్న ఏటీఎం పక్క గోడను ఢీకొట్టింది. ఈ ఘటనలో గోడ ధ్వంసమైంది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఎవరూ అక్కడ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com